ఈనాడు
విశాఖపట్నం

సిటీ | బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్
Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది
- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.

కథ



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బెయిర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే నీడేది: 2 సబ్జెక్ట్ ల్యాబ్- గణితం: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

కొత్త మండలాలపై..

నోటిఫికేషన్ విడుదల

న్యూస్‌టుడే, వన్‌టౌన్

అభ్యంతరాలను కలెక్టర్‌కు నివేదించే అవకాశం

నగర పరిధిలో కొత్తగా ప్రతిపాదించిన మండలాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. సీతమ్మధార, విశాఖగ్రామీణ (చినగదిలి) మండలాల్లోని

...మిగతా 2లో

మండలాల వారీగా ప్రాంతాలివీ...

సీతమ్మధార మండలం: అల్లిపురం, రేసపువానిపాలెం, దొండపర్తి, మద్దిలిపాలెం, వెంకోజీపాలెం, చినవాల్తేరు, పెదవాల్తేరు

మహారాణిపేట మండలం: మహారాణి పేట, అల్లిపురం, మార్కెట్‌వార్డు, చెంగలరావు పేట, గొడారిగోతులు, శివాలయం వీధి, సీతారామ స్వామి కోవెలవీధి, పోర్టువార్డు, వాల్తేరు

గోపాలపట్నం మండలం: మర్రిపాలెం, మాధవధార, బుచ్చిరాజుపాలెం, కంచరపాలెం వార్డు, కంచరపాలెం గ్రామం, కప్పరాడ, వెంకటాపురం, గోపాలపట్నం, పుల్లంబత్తులపాలెం

ఈనాడు విశాఖపట్నం

సిటీ | బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు

టీయూ 142 వీక్షణ.. హృద్యంగా సాగేలా... మధ్యపేజీల్లో



అమానవీయం

పదుల సంఖ్యలో పరిశ్రమలు... వేలాదిగా కార్మికులు.. వారిలో మహిళలు, యువతుల సంఖ్య కూడా ఎక్కువే. పటిష్ట భద్రత వ్యవస్థ కళ్లుగప్పి రాకపోకలు సాగించడం దాదాపు అసాధ్యం. ఇదీ దువ్వాడలోని విశాఖ ప్రత్యేక ఆర్థిక మండలి(వీ.సెజ్)లోని పరిస్థితి. కానీ ఇక్కడే ఓ అఘాయిత్యం జరిగింది. తన కుమార్తె వయసున్న పదిహేనేళ్ల దివ్యాంగ బాలికపై ఓ బస్సు డ్రైవర్ కర్కశంగా లైంగిక దాడి చేశాడు. కంచె చేను మేసిన చందంగా సిబ్బందికి భద్రత కల్పించాల్సిన సెక్యూరిటీ అధికారులు ఆ విషయాన్ని బయటకు పొక్కకుండా 'సకల జాగ్రత్తలు' తీసుకోవడం చూస్తే వీ.సెజ్‌లో భద్రతపై ఎన్నో అనుమానాలు రేకెత్తుతున్నాయి.

(సంఘటన వివరాలు ప్రధాన సంచిక 6లో)

- వీసెజ్‌లో గిరిజన దివ్యాంగ బాలిపై అత్యాచారం
- రంగంలోకి పోలీసులు

బాలికను పనిలోకి తీసుకోవడంపై అనుమానాలు

న్యూస్‌టుడే, కూర్మన్నపాలెం: దువ్వాడలోని వీసెజ్ పరిధిలో నడుస్తోన్న అనేక పరిశ్రమలకు చెందిన అధికారులు, సిబ్బందిని సెక్యూరిటీ గేటునుంచే లోపలికి అనుమతించాల్సి ఉంది. వీరికి సెక్యూరిటీ వ్యవస్థ పాస్‌లు జారీ చేస్తుంది. అయితే 15 ఏళ్ల బాలికకు హెచ్‌బీఎల్ పరిశ్రమలో హౌస్ కీపింగ్ పనుల కోసం పాస్ మంజూరు చేయడం సెక్యూరిటీలోని డొల్లతనాన్ని బయటపెట్టింది. మైనర్‌లను విధుల్లోకి తీసుకునేలా పాస్ మంజూరు కావడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సెజ్‌కు చెందిన సెక్యూరిటీ అధికారి పాస్‌లపై సంతకం చేస్తేనే లోనికి అనుమతిస్తారు. హెచ్‌బీఎల్ పరిశ్రమలో పనిచేస్తోన్న ఆ బాలికకు పాస్ మంజూరు

...మిగతా 2లో

న్యాయస్థానంలో లొంగిపోయిన హత్యకేసు నిందితులు

గురుద్వారా, విశాఖ లీగల్, న్యూస్‌టుడే: ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలోని ద్వారకా మద్యం దుకాణం వద్ద గత నెల 29న ఆటోడ్రైవర్ పెద్దాడ సురేశ్ హత్యకు గురైన ఘటనలో నిందితులైన నలుగురు ఆటోడ్రైవర్లు మంగళవారం మొదటి ఏసీఎంఎం న్యాయస్థానంలో లొంగిపోయారు. న్యాయమూర్తి ఈ నలుగురికీ 14 రోజుల రిమాండ్ విధించారు. వివరాల్లోకి వెళితే... మారికవలసకు చెందిన ఆటోడ్రైవర్ వినోద్ అలియాస్ (విన్నూ), ఆరిలోవకు చెందిన ప్రశాంత్ అలియాస్(ప్రసాద్), ఆదర్శనగర్‌లో ఉంటున్న సురేశ్, సత్యంకూడలి దరి ఉంటున్న రఘు కాంప్లెక్స్ వంతెన దరి పెట్రోల్ బంకు ప్రాంతంలో రాత్రి ఆటోలు నడుపుతుంటారు. గత నెల 28న రాత్రి విన్నూ మద్యం తాగి రామాటాకీస్ దరి ఆశోక్ నగర్ ప్రాంతంలో వేగంగా ఆటోను నడిపాడు. అక్కడ మద్యం తాగుతున్న ఆ ప్రాంత యువకులు అడ్డగించినా పట్టించుకోలేదు. అతడిని పెద్దాడ సురేశ్ నిలువరించి ఆ యువకులకు అప్పగించాడు. వారంతా విన్నూ దుస్తులు విప్పి విచక్షణ రహితంగా కొట్టి కాళ్లు పట్టించుకున్నారు. ఇది తెలిసి విన్నూ స్నేహితులు అక్కడికి వెళ్లినా.. ఎక్కువ మంది ఉండటంతో బతిమాలి విన్నూను తీసుకెళ్లిపోయారు. మర్నాడుదయం 10 గంటల సమయంలో విన్నూ వారి స్నేహితులతో కలిసి ఆటోలో మద్యం తాగుతుండడాన్ని సురేశ్ చూశాడు. 'ఏరా.. రాత్రి అయ్యింది సరిపోలేదా.. మళ్లీ ఇక్కడ తిరుగుతున్నారం'టూ వారిని గదమాయించడంతో చూసుకుందామంటే.. చూసుకుందామంటూ పరస్పరం హెచ్చరించుకుని వెళ్లిపోయారు. అనంతరం విన్నూ... పెద్దాడ సురేశ్‌ను చంపేందుకు పథకం పన్నాడు. ఆ రోజు సాయంత్రం మారికవలసలో ప్రసాద్, సురేశ్, జగదీశ్, మరో నలుగురితో కలిసి మద్యం సేవించి హత్యకు ప్రణాళిక వేసుకున్నారు. నలుగురు మిత్రులు జగదీష్ ఆటోలో రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో కాంప్లెక్స్ దగ్గరకు వచ్చారు. ద్వారకా బార్‌లో మద్యం తాగి బయటకొస్తున్న సురేష్‌ను చూసిన విన్నూ రాడ్డుతో అతని తల వెనుక భాగంపై గట్టిగా మోదాడు. ఆ వెంటనే ప్రసాద్, సురేశ్ కత్తులతో దాడి చేశారు. అక్కడి నుంచి తెలిసినవాడైన రఘు ఆటోలో పరారయ్యారు. మర్నాడు విజయవాడలోని ప్రసాద్ సోదరుడి ఇంటికెళ్లారు. అక్కడి నుంచి తిరుపతి వెళ్లి వస్తామని బయల్దేరి వెళ్లిన వారు మంగళవారం విశాఖ తిరిగొచ్చి న్యాయస్థానంలో లొంగిపోయారు. వీరిని మళ్లీ కస్టడీకి తీసుకుని విచారిస్తామని సీఐ రాంబాబు తెలిపారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. డి.శ్రీలత, కావలి; 2. పి.శ్రీవాణి, షాద్‌నగర్; 3. ఎస్.శ్రావణి, నెల్లూరు; 4. డి.లక్ష్మి సరస్వతి, నంద్యాల; 5. బి.పద్మావతి, తిరుపతి; 6. వై.జ్యోతిర్మయి, జగ్గయ్యపేట; 7. పి.సుధారాణి, గూడూరు; 8. ఎ.పద్మ, కావలి; 9. డి.అభినయ, ఒంగోలు; 10. కె.రజని కుమారి, ఒంగోలు. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చును.

అయిదేళ్ల బాలుడిపై కుక్క దాడి


గాయపడ్డ భక్తురామ్

సాగర్‌నగర్: గుడ్లవానిపాలెంలో మంగళవారం అయిదేళ్ల బాలుడిపై ఓ కుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఒడిశాకు చెందిన బి.సహదేవ్ కుటుంబంతో కలిసి కొంతకాలంగా ఇక్కడ నివాసముంటున్నారు. అతని కుమారుడు భక్తురామ్(5) ఆరుబయట ఆడుకుంటుండగా ఓ కుక్క దాడి చేసి నుదిటి భాగంలో తీవ్రంగా గాయపర్చి జుట్టును నోటితో పట్టుకుని కొంత దూరం ఈడ్చుకుంటూ పోయింది. స్థానికులు కేకలు వేసినా, అదిలించినా ఫలితం లేకపోయింది. పి.నర్సింహరెడ్డి అనే యువకుడు సాహసించి కుక్కను ప్రతిఘటించడంతో అది బాలుడిని విడిచిపెట్టింది. తీవ్రంగా గాయపడ్డ భక్తురామ్‌ను సాగర్‌నగర్‌లోని ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లగా ప్రాథమిక చికిత్స అందించాక కేజీహెచ్‌కు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. జీవీఎంసీ ఆరోవార్డు తెదేపా అధ్యక్షుడు సీహెచ్.గోపి తదితరులు సహకరించారు.

కుమార్తె కోసం రెండు వారాలుగా ఎదురు చూపులు

అత్తవారి ఇంటి ముందు దీక్షకు దిగిన కోడలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : కన్నబిడ్డను కనీసం చూపించకపోవడంతో ఆ ఇల్లాలు తల్లడిల్లిపోతోంది. పేగు తెంచుకొని పుట్టిన బిడ్డ ఎప్పుడొస్తుందా అని గత రెండు వారాల నుంచి అత్తింటి వద్దే ఎదురుచూస్తోంది. నగరంలోని రైల్వేన్యూ కాలనీ ప్రాంతానికి చెందిన అడుసుమిల్లి వెంకటేశ్వరరావు విజయనగరం జిల్లా కొత్తవలస మండలం వి.ఎం.పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేస్తున్నారు. ఈయనకి 2010లో పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు మండలం పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన శ్రావణి అనే యువతితో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో కట్నకానుకల్ని భారీగా సమర్పించుకున్నారు. 2012లో పాప పుట్టిన రెండేళ్ళ తర్వాత నుంచి భర్త వెంకటేశ్వరరావు, అత్త, మామలు అనంత లక్ష్మి, రమేష్‌లు శ్రావణిని పుట్టింటింటి నుంచి డబ్బులు తెమ్మంటూ వేధించడం మొదలుపెట్టారు. పొలాలు, బంగారం వంటివన్నీ అమ్మి సుమారు రూ.32 లక్షల వరకు అల్లుడికి ఇచ్చారు. మరో రూ.40 లక్షలు తేవాలని చెప్పి శ్రావణిని అత్తింటివారు గత మే నెలలో ఆమె పుట్టింటికి పంపించి వేశారు. ఆ తర్వాత ఆమె వద్ద నుంచి పాపను తెచ్చేసుకున్నారు. దీంతో శ్రావణి గత నెల 21న తల్లిదండ్రులతో కలిసి రైల్వేన్యూకాలనీలోని అత్తవారింటికి వచ్చింది. అయితే భర్త వెంకటేశ్వరరావు, అత్తమామలు ఆమెను ఇంట్లోకి రావడానికి అంగీకరించకపోవడంతో గుమ్మం ముందే కూర్చొని దీక్షకు దిగింది. దీంతో వారు తమ గదులకు తాళాలు వేసేసుకొని పాపను తీసుకొని వెళ్లిపోయారు. గత రెండు వారాలుగా శ్రావణికి బిడ్డ కోసం ఎదురు చూపులే మిగిలాయి. దీంతో ఆమె కన్నీరు మున్నీరుగా రోదిస్తోంది. తొమ్మిది నెలలు మోసి కని పెంచిన తన బిడ్డను తనకు చూపించకుండా చేస్తూ క్షోభకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం జరిగే వరకు దీక్ష చేస్తానని పేర్కొంది. తన ఇంట్లో తాను ఉంటే ఇంటిని ఆక్రమించుకున్నానని తనపై, తన కుటుంబంపై తప్పుడు ఫిర్యాదు చేసేందుకు భర్త, అత్తమామలు ప్రయత్నిస్తున్నారని శ్రావణి ఆవేదన వ్యక్తం చేసింది.


అత్తవారింటి ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న శ్రావణి

రౌడీషీటరు హత్యకేసులో ఆ ఏడుగురు..?

ముమ్మర విచారణ చేస్తున్న పోలీసులు

గాజువాక, అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : అక్కిరెడ్డిపాలెం మల్లమ్మ పేరంటాల గుడి ప్రాంతంలో హత్యకు గురైన రౌడీషీటర్ షేక్ కుమార్ (24) హత్య కేసును ఛేదించే దిశగా గాజువాక పోలీసులు అడుగులేస్తున్నారు. ఈ కేసులో నిందితులు ఎవరన్న విషయంపై పోలీసులు లోతుగా ఆరా తీశారు. ఇటీవలే దుబాయి నుంచి అక్కిరెడ్డిపాలేనికి వచ్చిన శ్రీకాంత్, హరినాథ్, కె.సురేష్, కారు డ్రైవర్ ప్రదీప్ కుమార్, సుజాతనగర్‌లోని ఓ బేకరీలో పని చేసే కె.నూకరాజు, హైదరాబాద్‌లో హోటల్లో పని చేసే సునీల్ కుమార్, రాజమహేంద్రవరం నుంచి వచ్చిన రాజ్‌కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే ఇందులో హత్యతో సంబంధం ఉన్నవారెవరో ఇప్పుడే చెప్పలేమని, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడించి, నిందితులను అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం పోలీసులు అదుపులోకి తీసుకున్న వారంతా 25 నుంచి 30 ఏళ్లలోపు వారే కావడం విశేషం. హత్య జరిగిన తర్వాత వీరంతా అరకు, పాడేరు వంటి ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లిపోయారు. అయితే చరవాణీల సిగ్నల్స్ ఆధారంగా ఆయా ప్రాంతాలను గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

కొత్త మండలాలపై నోటిఫికేషన్ విడుదల

(మొదటి పేజీ తరువాయి) ప్రాంతాలను వేరు చేసి కొత్తగా మరో మూడు మండలాలను ఏర్పాటు చేయాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించిన సంగతి తెలిసిందే. దీనికి అనుగుణంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి మన్‌మోహన్ సింగ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీని ప్రకారం నగర ప్రజలు కొత్త మండలాల ఏర్పాటుకు సంబంధించిన అభ్యంతరాలు, సలహాలు, సూచనలను ఈ నెల 2 నుంచి నెల రోజుల వ్యవధిలో కలెక్టర్‌కు తెలుగు లేదా ఆంగ్ల భాషల్లో తెలియజేయాల్సి ఉంటుంది. కొత్త మండల కేంద్రాలను నిర్దేశించడంతో పాటు వాటి పరిధిలోకి వచ్చే ప్రాంతాలను నోటిఫికేషన్‌లో ప్రస్తావించారు. ప్రస్తుతం విశాఖ రెవెన్యూ డివిజన్ పరిధిలో పది మండలాలున్నాయి. కొత్తవాటితో కలిపితే వాటి సంఖ్య 13కు చేరుతుంది.

పాత మండలాల్లో ఉండే ప్రాంతాలు...: ★ ములగాడ మండలం: ములగాడ, గుల్లలపాలెం, గొల్లలపాలెం ★ విశాఖ రూరల్ మండలం: పరదేశిపాలెం, కొమ్మాది, పీఎంపాలెం, మధురవాడ, బక్కన్నపాలెం, ఎండాడ, రుషికొండ, చినగదిలి, అడివివరం, ముడసర్లోవ

31 నుంచి జూనియర్ ట్రైనీ పరీక్షలు

ఉక్కునగరం: గత జులైలో రద్దయిన విశాఖ ఉక్కు కర్మాగారం జూనియర్ ట్రైనీ పరీక్షలను ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 4 వరకూ నిర్వహించనున్నట్టు ఉక్కు అధికారులు మంగళవారం కర్మాగారం వెబ్‌సైట్‌లో పొందుపరచారు. గతంలో నిర్వహించిన పరీక్షలకు దేశవ్యాప్తంగా సుమారు 70 వేల మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారు. అప్పట్లో నిర్వహించిన పరీక్షలపై ఆరోపణలు రావడంతో అధికారులు వాటిని రద్దు చేశారు. మళ్లీ ఈ నెలలో నిర్వహించనున్న పరీక్షలకు అడ్మిట్ కార్డులను త్వరలో వెబ్‌సైటులో ఉంచనున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వెస్ట్ ఏసీపీ లంకా అర్జున్ బదిలీ



మాధవధార, న్యూస్‌టుడే: వెస్ట్ ఏసీపీగా పనిచేస్తున్న లంకా అర్జున్‌కు బదిలీ అయింది. ఆయన స్థానంలో సిబీసీఐడీలో డీస్పీగా పనిచేస్తున్న కె.లతా మాధురిని నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. 5 నెలల క్రితమే ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన అర్జున్‌ను బదిలీ చేయడంపై రాజకీయ నాయకుల ఒత్తిడి ఉన్నట్లుగా పోలీసు వర్గాలు చర్చించుకుంటున్నారు. బదిలీ చేసిన అర్జున్‌కు ప్రస్తుతానికి ఎటువంటి పోస్టింగ్ ఇవ్వకుండా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా నియమితులైన కె.లతామాధురి రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

అమానవీయం

(మొదటి పేజీ తరువాయి) కోసం ఎవరు సిఫార్సు చేశారన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై లోతుగా విచారణ చేపట్టాల్సి అవసరం ఉంది.

విషయాన్ని తొక్కిపట్టినవారిపైనా పోలీసుల దృష్టి: సెజ్‌లో బాలికపై అత్యాచారం జరిగినప్పటినుంచి విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్త పడటాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. శనివారం సాయంత్రం జరిగిన ఘటనను గోప్యంగా ఉంచడానికి హెచ్‌బీఎల్ పరిశ్రమ ఉన్నతాధికారులు, సెక్యూరిటీ అధికారితోపాటు మరో ఇద్దరు రాత్రి విధులు నిర్వహిస్తోన్న భద్రత సిబ్బంది ప్రయత్నించినట్లు తెలిసింది. సెక్యూరిటీ అధికారి సమక్షంలోనే రాజీ కుదిర్చినట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. ఆ సమయంలో డ్యూటీలో ఉండాల్సిన సెక్యూరిటీ గార్డు ఒకరు మద్యం తాగి విధులకు దూరంగా ఉన్నట్లు సమాచారం. బాలిక కుటుంబానికి ఎంతోకొంత ఇచ్చి చేతులు దులుపుకోవడానికి ప్రయత్నించిన వారిపై పోలీసులు దృష్టి సారించారు. విషయం బయటకు రాకుండా చేసేందుకు ప్రయత్నించిన వారిని అదుపులోకి తీసుకొని విచారించాల్సిన అవసరముంది. దీనిపై ఏసీపీ కూడా పట్టుదలతో ఉన్నారు. సంఘటనపై లోతుగా విచారించి బాధ్యులందరిపై కేసులు నమోదు చేస్తామని ఏసీపీ స్పష్టం చెప్పడంతో.. రాజీ కుదిర్చిన వారిలో గుబులు రేగుతోంది.

హెచ్.బి.ఎల్. సంస్థకు వీసెజ్ డీసీ నోటీసు: ఈనాడు, విశాఖపట్నం: గిరిజన బాలిక అత్యాచారానికి గురైన సంఘటనపై వీసెజ్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. గాజువాక ఏసీపీ రామ్మోహన్ మంగళవారం వీసెజ్‌కు వెళ్లి డీసీ శోభనా కె.రావును కలిసి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. సంఘటనపై పోలీసులు వచ్చే వరకు హెచ్.బి.ఎల్. సంస్థ ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంపై పూర్తి వివరాలను అందించాలని ఆమె నోటీసు జారీ చేశారు. సుమారు 360 ఎకరాల్లో విస్తరించి ఉన్న వీసెజ్‌లో పచ్చదనం కోసం భారీఎత్తున మొక్కల్ని పెంచుతున్నారు. వాటి సంరక్షణ బాధ్యతను వీసెజ్ ఉన్నతాధికారులు వుడాకు అప్పగించారు. మొక్కల నిర్వహణ బాధ్యతలను వుడా ఓ ప్రైవేటు వ్యక్తికి అప్పగించింది. ఆ గుత్తేదారు ఆ గిరిజన బాలికను పనికి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. బాల కార్మికురాలు కావడం ఒక అంశమైతే, ఆమె మూగ, వినికిడి సమస్యలతో బాధపడుతోంది. వీసెజ్‌లోని మొక్కలకు నీళ్లు పోయడం, పిచ్చిమొక్కలు తొలగించడం తదితర పనుల కోసం సుమారు 34 మంది మహిళలు పనిచేస్తుంటారు. వాళ్లతో పాటే ఆ బాలిక లోనికి ప్రవేశించిందా? ఎంత కాలం నుంచి ఆయా పనులు చేస్తోందన్న అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆ బాలికను పనిలో పెట్టిన గుత్తేదారు ఎవరు? మైనారిటీ తీరని బాలికను ఏవిధంగా పనిలోకి పెట్టారన్న అంశంపై వీసెజ్ ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. నిఘా కెమెరాల ఫుటేజీలు కూడా పరిశీలిస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బంది పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆ సమయంలో విధుల్లో ఎవరున్నారు? వాళ్లకు అత్యాచారం విషయం ఎప్పుడు తెలిసింది? ఆ విషయం బయటకు పొక్కకుండా ఎందుకు రహస్యంగా ఉంచారన్న అంశాలపై కూడా వీసెజ్ ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు.

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం....

గిరిజన బాలికపై అత్యాచారం దురదృష్టకరం. గతంలో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు జరగలేదు. సెజ్‌లో మొక్కల సంరక్షణకు మహిళలను వుడా కాంట్రాక్టర్ ఉదయం తీసుకొచ్చి సాయంత్రం తీసుకెళ్తుంటారు. వారితోపాటు ఆ బాలిక వచ్చినట్లు తెలుస్తోంది. వీసెజ్‌లోని పనిచేసే సంస్థల్లోని వుద్యోగిని కాకపోవడంతో బాలిక వివరాలు మా వద్ద లేవు. సంఘటనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారకులైనవారిపై కఠిన చర్యలు తీసుకుంటా. ఇప్పటికే హెచ్.బి.ఎల్. సంస్థకు నోటీసు జారీ చేశాం.

– శోభనా కె.రావు, డవలప్‌మెంట్ కమిషనర్, వీసెజ్

ఉద్యోగావకాశాలు

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

మంత్రి గంటా శ్రీనివాసరావు



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి గంటా, అధికారులు

గ్రామీణ భీమిలి, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యమిస్తోందని ఏటా రూ. 65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. కాపులుప్పాడలో సర్పంచి నారుసంతోషీఎల్లాజీ అధ్యక్షతన మంగళవారం 'జన్మభూమి-మావూరు' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రూ. 24,500 కోట్లు రైతు రుణమాఫీ చేశామన్నారు. ప్రభుత్వం ద్వారా రేషనుకార్డు, పింఛను, ఉపకారవేతనాలు, బీమా ఇలా ఏదో ఒక పథకం కింద లబ్ధి పొందని కుటుంబం ఒక్కటి కూడా లేదన్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబం సగటున రూ. లక్ష లబ్ధి పొందుతోందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సాధికార మిత్రలను నియమించి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. చంద్రన్న బీమా కింద ఒక్క భీమిలి నియోజకవర్గంలోనే గతేడాది కాలంగా రూ. 1.50 కోట్లు పంపిణీ చేశామన్నారు. ఎన్టీఆర్ గృహాల కేటాయింపులో అవినీతి జరిగిందని, సంక్షేమ నిధులు దుర్వినియోగం చేస్తున్నారంటూ మంత్రి వద్దకు వచ్చేందుకు జనసేన, వైకాపా నాయకులు ప్రయత్నించడంతో సభావేదిక వద్ద కాసేపు గందరగోళం నెలకొంది. అనంతరం మంత్రి గంటా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందించారు. వేదిక ఆవరణలో ఆరోగ్య, పశువైద్యశిబిరం, పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. జన్మభూమి జిల్లా ప్రత్యేకాధికారిణి వైవీ అనురాధ, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, ఎమ్పీడీవో హరిప్రసాదరావు, ఎంపీపీ యరబాల కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యుడు సరగడ అప్పారావు, ఎమ్పీటీసీ సభ్యులు కోడి బోయిన గౌరీరాంబాబు, తెదేపా నేతలు బోర బంగారరెడ్డి, గాడు వెంకటప్పడు, డీఏఎన్ రాజు, దుంప నర్సింహమూర్తి, గంటా ప్రతినిధి చిక్కాల విజయ్‌బాబు పాల్గొన్నారు.



సభకు హాజరైన ప్రజలు

ప్రజల ముందుకే ప్రభుత్వాన్ని తీసుకొస్తున్నాం!

జన్మభూమి సభలో ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి



దక్షిణ నియోజకవర్గ జన్మభూమి వార్డు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి

పూర్ణామార్కెట్: ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రభుత్వాన్ని నేరుగా వారి చెంతకే తీసుకొస్తున్నామని ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. మంగళవారం ఇందిరాప్రియదర్శిని మైదాన ప్రాంగణంలో నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుంటేనే మంచి పెట్టుబడులు వస్తాయని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

5న ధర్మసాగరంలో సీఎం గ్రామసభ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశాఖ పర్యటన ఖరారైంది. ఈ నెల 4న మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ వస్తారు. 12.40 గంటలకు హెలికాప్టర్‌లో బయల్దేరి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వెళ్తారు. అక్కడ జన్మభూమి-మావూరు గ్రామసభలో పాల్గొంటారు. సాయంత్రం 5.40 గంటలకు తిరిగి విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. పోర్టు అతిథి గృహానికి వెళ్లి రాత్రి అక్కడే బసచేస్తారు. 5న ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరి నర్సీపట్నం వెళ్తారు. ఆ మండలంలోని ధర్మసాగరంలో జరిగే జన్మభూమి-మావూరు గ్రామసభలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటిగంటకు హెలికాప్టర్‌లో బయల్దేరి విజయనగరం జిల్లా బొబ్బిలి వెళ్తారు. అక్కడ సభలో పాల్గొని సాయంత్రానికి విశాఖ చేరుకుని ప్రత్యేక విమానంలో విజయవాడకు తిరుగుప్రయాణమవుతారు.

సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలు షురూ..

✦ నేడు ప్రారంభించనున్న మంత్రి గంటా ✦ ఆరు రాష్ట్రాల నుంచి 98 విశ్వవిద్యాలయాల జట్లు రాక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆతిథ్యం ఇస్తోందని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ పోటీలను రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం దాకమర్రిలోని రఘు కళాశాలలో ప్రారంభిస్తారన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పాతికేళ్ల అనంతరం ఒక క్రీడా సంరంభాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ నెల 3 నుంచి 12 వరకు జరుగుతాయన్నారు. ఏయూలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ మాట్లాడుతూ తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఏపీ, తెలంగాణ, పాండిచ్చేరి పరిధిలోని 94 విశ్వవిద్యాలయాలకు చెందిన 1,900 మంది క్రికెట్ క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, రఘు ఇంజినీరింగ్ కళాశాలల సహకారంతో పోటీలు జరుగుతాయన్నారు.

★ నాలుగు పూల్స్‌గా నాకౌట్ విధానంలో జరిగే ఈ పోటీలో ప్రతిభ చూపిన వారితో సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ జట్టు ఎంపికవుతుందన్నారు. గతేడాది సెమీఫైనల్స్‌కు చేరిన జట్లు నేడు సూపర్ క్వార్టర్స్‌లో నేరుగా తలపడతాయన్నారు. ఆన్‌లైన్ స్కోరింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు.

★ విశాఖ, విజయనగరంలలోని క్రీడా మైదానాల్లో మ్యాచ్‌లు జరుగుతాయన్నారు.

★ క్రీడాకారులు మైదానాలకు చేరేందుకు ప్రత్యేకంగా 20 బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైల్వే స్టేషన్‌లో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏయూలో 52 జట్లకు, రఘులో 30, స్టీల్ ప్లాంట్‌లో 16 జట్లకు వసతి సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఏయూ క్రీడా విభాగ సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు, రఘు విద్యా సంస్థల ఛైర్మన్ కె.రఘు పాల్గొన్నారు.



పోటీల వివరాలను వెల్లడిస్తున్న ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు

ఐఎంఎ ఆధ్వర్యంలో వైద్యుల నిరసన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: భారత వైద్య మండలి (ఎంసీఐ)ని రద్దు చేసి, దాని స్థానే ఇండియన్ హెల్త్ మిషన్ (ఐహెచ్‌ఎం)ను తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) విశాఖ ఛాప్టర్ డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా ఐఎంఏ పిలుపుమేరకు మంగళవారం నిరసన పాటించారు. కేజీహెచ్ ప్రధాన ద్వారం వద్ద వైద్యులు గంటపాటు నిరసన తెలిపారు. ఎంసీఐని యథాతథంగా కొనసాగించాలని 'ఎగ్జిట్ ఎగ్జామ్' విధానాన్ని ప్రవేశపెట్టవద్దని, హోమియోపతి, ఆయుర్వేదం తదితర విభాగాల వైద్యులను అల్లోపతి వైద్య విధానంలో ప్రాక్టీసుకు అనుమతించవద్దని కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ ఎం.వి.విజయశేఖర్, పి.ఎ.రమణి, జగదీష్ ప్రసాద్, పి.శోక్ కుమార్, శర్మ, ఐ.వాణి తదితరులు పాల్గొన్నారు. వైద్యుల ఆందోళనకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (ఏపీఎంఎస్‌ఆర్‌యూ) సంఘీభావం ప్రకటించింది.



కేజీహెచ్ వద్ద ఐఎంఎ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న వైద్యులు

నేడు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం ఏయూ కాన్వొకేషన్ హాలులో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు సర్వశిక్షా అభియాన్ పీవో శివరామ్‌ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 90 మంది మహిళా ఉపాధ్యాయులకు అవార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి మంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్.ఎస్.ఎ ప్రాజెక్టు అధికారి హాజరవుతారన్నారు.



పెందుర్తి

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

పెందుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని రాంపురం పంచాయతీలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ జరిగింది. సర్పంచి రెడ్డి నారాయణరావు, ఉప సర్పంచి ఎ.బంగారునాయుడు లబ్ధిదారులకు సరకులను అందజేశారు. ఈ నెల 12వ తేదీ వరకు గ్రామంలో తెల్లకార్డులకు ఉచితంగా ఆరు రకాల సరకులు పంపిణీ జరుగుతుందన్నారు. లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బొగ్గులారీలను నిషేధించాలని వినతి

పరవాడ : పాలవలసలోని హిందుజా విద్యుత్తు కర్మాగారానికి లంకెలపాలెం, పరవాడ, ఊటగెడ్డకూడలి, సోమునాయుడుపాలెం మీదుగా బొగ్గులారీల రాకపోకలను నిషేధించాలని మండల అఖిల పక్ష నేతలు పి.మాణిక్యం, బొద్దపు చిన్నారావు, కె.ఎస్.ఎ.రామయ్యనాయుడు, మోటూరు సన్యాసినాయుడు, పైలా హరీష్, వై.వి. నరసింహం, సుందరపు అప్పారావు కోరారు. మంగళవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.

ఆచార్య సమాశ్రయంపై అనుగ్రహ భాషణం

చినముషిడివాడ (పెందుర్తి) : ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని వేంకటాద్రిపై మంగళవారం తిరుప్పావై పారాయణం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు ఆచార్య సమాశ్రయంపై గోదాదేవి అనుగ్రహించిన పాశురాన్ని భక్తులకు వివరించారు. తొలుత శ్రీవారికి విశేష పూజలు, ఆరాధనలు చేశారు. నేతి వడలను శ్రీవారికి నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు.



శ్రీనివాసుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

లలితా పరమేశ్వరికి నవావరణార్చన

పెందుర్తి, న్యూస్‌టుడే: పుష్యమాసం పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాంపురం సాధూమఠం దరి శ్రీమహాకామేశ్వరీ పీఠంలో లలితా పరమేశ్వరి అమ్మవారికి నవావరణార్చన వైభవంగా జరిగింది. పీఠాధిపతి యద్ధనపూడి అయ్యన్నపంతులు ఆధ్వర్యంలో పండితులు భక్తులతో పూజలు చేయించారు. తొలుత పీఠం ప్రాంగణంలో గోమాతకు పూజలు నిర్వహించారు. పీఠాధిదేవతకు అర్చనలు, అభిషేకాలు చేశారు. పరమేశ్వరుడికి రుద్రాభిషేకం జరిపారు.

జిల్లా యువజనోత్సవాల్లో విద్యార్థిని ప్రతిభ

నరవ (వేపగుంట), న్యూస్‌టుడే : ఇటీవల ఏవీఎస్ కళాశాలలో జరిగిన జిల్లా యువజనోత్సవాల్లో ముగ్గుల పోటీల్లో నరవ బెహరా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని బి.జాహ్నవి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. జాహ్నవిని కళాశాల మేనేజింగ్ డైరెక్టరు బెహరా విజయచైతన్య, అసిస్టెంట్ డైరెక్టరు బాణాల తరుణ్, ప్రిన్సిపల్ వి.సుకన్య, ఎన్.ఎస్.ఎస్. పీవో కె.కామేశ్వరరావు అభినందించారు.



జాహ్నవిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

చిరు పరిశ్రమ.. మహిళల ఆర్థికాభ్యుదయం

- ❖ కుట్టు కేంద్రంతో పేదలకు ఉపాధి
- ❖ ఓ మహిళ చేయూత

వేపగుంట, న్యూస్‌టుడే

సమాజం తనకు ఏమిచ్చిందని కాకుండా, తాను సమాజానికి ఏమిచ్చాను అని ఆలోచించేవారు చాలా తక్కువగా ఉంటారు. అలాంటి వారిలో 72వ వార్డు సింహపురికాలనీకి కనుమూరి అరుణ ఒకరు. ఉన్నత చదువు చదువుకున్న ఆమె ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మహిళా కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంగా ముందుడుగు వేస్తున్నారు. పది కుట్టు యంత్రాలు కొనుగోలు చేసి పేదల మహిళలకు ఉపాధి కల్పిస్తూ.. ఆర్థికంగా బలపడేలా చేస్తున్నారు.



కనుమూరి అరుణ ఎంబీయే ఫైనాన్స్ పూర్తి చేశారు. తరువాత టాటా టెలీసర్వీసులో, ఇండియన్ మారిటైం వర్సిటీలో పనిచేశారు. రూ. 25వేలు జీతాన్ని ఆర్జించేవారు. తన స్నేహితురాలు ఆర్థికంగా ఇబ్బంది పడటం అరుణ చూశారు. వెంటనే ఆమెకు ఓ ఆలోచన వచ్చింది. ఆర్థికంగా ఇబ్బంది పడే పేద, మధ్య తరగతి మహిళలకు సహాయం చేయలేమా అని భర్త సుధాకర్‌తో చర్చించారు. ఇద్దరూ ఆలోచన చేసి ఇంటి వద్దనే ఒక ప్రాజెక్టు ప్రారంభించాలని నిర్ణయించారు. ముందుగా ఓ కుట్టు యంత్రాన్ని కొనుగోలు చేసి స్నేహితురాలితో దుస్తులు కుట్టించడం ప్రారంభించారు. తరువాత మరి కొంతమంది పేద మహిళలను గుర్తించి వారికి పని కల్పించారు.

ఉపాధి ఇలా..

రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఈ కేంద్రంలో ప్రస్తుతం 12 మంది పని చేస్తున్నారు. అందుల్లో ఇద్దరు పురుషులు కాగా, మిగిలిన 10మంది మహిళలే. ప్రతీ మహిళకు నెలకు రూ. 5వేల చొప్పున జీతం ఇస్తున్నారు. పురుషుల్లో సూపర్‌వైజరకు రూ. 15వేలు, మరొకరికి రూ. 10వేలు ఇస్తున్నారు. వీరందరికీ జీతాలు ఇవ్వగా అరుణకు మిగిలేది స్వల్పమే. అయితే ఓ పది కుంటుంబాలను ఆదుకోగలుగుతున్నాననే ఆనందం తనకు ఉందని ఆమె అంటున్నారు.

ఆర్డర్లు ఎలా తీసుకొస్తారంటే..

అరుణ ఉపాధి కేంద్రం ప్రారంభించిన తరువాత తన అనుభవంతో మార్కెటింగ్ చేసుకుంటూ ఆర్డర్లు తీసుకొస్తున్నారు. నగరంలోని పలు వస్త్రదుకాణాలను సంప్రదిస్తూ.. తమ కేంద్రం పనితీరును వివరిస్తున్నారు. తమ వద్ద ఎలాంటి డిజైన్లు ఉన్నాయో చెబుతున్నారు. దీంతో పలు దుకాణాలు ఆమెకు కాంట్రాక్టు ఇస్తున్నాయి. అంతేకాకుండా నేవీ ఉద్యోగుల దుస్తులను కుట్టే ఉప కాంట్రాక్టును కూడా ఆమె తీసుకున్నారు.

పెద్ద కేంద్రంగా మార్చాలన్నదే సంకల్పం



నేను ఉద్యోగం చేస్తే..నా కుటుంబం మాత్రమే బాగుంటుంది. అదే ఒక ఉపాధి కేంద్రాన్ని ప్రారంభిస్తే పది మంది జీవితాల్లో వెలుగులు నింపగలను. కొంత వరకు నిరుద్యోగ సమస్యను కూడా తగ్గించవచ్చు. ఆ ఉద్దేశంతోనే కుటీర పరిశ్రమలా కుట్టు ఉపాధి కేంద్రాన్ని నెలకొల్పా. భవిష్యత్తులో బ్యూటీషియన్ కోర్సులో కూడా మహిళలకు శిక్షణ ఇస్తా. పేద మహిళలు తమ కాళ్లపై తాము నిలబడానికి నా వంతు కృషి చేస్తా. నేను చేస్తున్న పనికి భర్త సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని మరింత పెద్దదిగా మార్చాలనే లక్ష్యంతో ఉన్నా.

– అరుణ, కుట్టుకేంద్రం నిర్వాహకురాలు

వేడినీళ్లకు చన్నీళ్లలా..



నేను ఈ కేంద్రం ఏర్పాటు చేసినప్పటి నుంచి ఉపాధి పొందుతున్నా. రూ. 5వేల జీతం ఇస్తున్నారు. మా వారు తాపీమేస్త్రిగా పని చేయడంవల్ల వచ్చే ఆదాయం ఇంటి అద్దె, పిల్లల ఫీజులు చెల్లించేందుకు చాలడంలేదు. నా సంపాదన వేడినీళ్లకు చన్నీళ్లలా ఉపయోగపడుతోంది. ఇలాంటి కేంద్రాలను కుట్టులోనే కాకుండా ఇతర విభాగాల్లో కూడా ఏర్పాటు చేస్తే నాలాంటి పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

– సుంకర వసంత, సాయినగర్

తోడ్పాటు ఇస్తే మరిన్ని కేంద్రాలు వస్తాయి..



ప్రస్తుతం కుట్టు కేంద్రంలో 9మంది మహిళలు, ముగ్గురు పురుషులు పనిచేస్తున్నారు. ఒక మహిళ ఆలోచన కొంత మందికి ఉపాధి కల్పిస్తోంది. భవిష్యత్తులో ఇది పెద్ద కేంద్రంగా మారాలని, మాలాంటి వారికి ఆర్థికంగా ఉపయోగపడాలని కోరుకుంటున్నా. కాస్తా తెలివితేటలతో ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసే మహిళలకు ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటును అందిస్తే మరిన్ని కుటీర పరిశ్రమలు వెలిసే అవకాశం ఉంది.

– గొంతిన ఆరుణజ్యోతి, శ్రీనివాసనగర్

ట్రాఫిక్ కష్టాలు ఇంతింత కాదు..



మండల కేంద్రం పరవాడలో మంగళవారం జరిగిన వారపు సంతలో ట్రాఫిక్ పెద్దఎత్తున నిలిచిపోయింది. రహదారిని ఆనుకుని దుకాణాలు వేయడంతోపాటు సంతకు వచ్చే వాహనాలు, ఆటోలను రహదారిని ఆనుకుని అడ్డదిడ్డంగా నిలిపివేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. విద్యార్థులు, ద్విచక్రవాహనదారులు, ఉద్యోగులు, కార్మికులు ట్రాఫిక్‌లో చిక్కుకుని నానా ఇక్కట్లు పడ్డారు. ప్రతివారం సంతలో ఇదే పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి వారపు సంతలో ట్రాఫిక్ కష్టాలు తీర్చాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

– పరవాడ, న్యూస్‌టుడే

అభివృద్ధి పథకాలను వివరిస్తూ ర్యాలీ

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్షేమ పథకాలను వివరిస్తూ సబ్బవరం డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. సబ్బవరం డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ చినగొల్లలపాలెం వరకు జరిగింది. ప్రిన్సిపల్ డీవైఎన్ వర్మ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో జి.చంద్రమౌళి, జి.నానాజీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఎల్.సత్యప్రసాద్, షర్మిలాశ్రీ, అధ్యాపకులు రవిబాబు, మోహన్‌రావు, జయలక్ష్మి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలంపై వివాదం

- ❖ ఎల్‌జీపాలిమర్స్ కంచెను నిర్మించడంపై స్థానికుల అభ్యంతరం
- ❖ కొంతస్థలాన్ని వదిలేసి నిర్మించుకోవాలని సూచన

వేపగుంట, న్యూస్‌టుడే : 69వ వార్డు కృష్ణానగర్ శ్మశానవాటిక స్థలాన్ని కుచించేసి ఎల్.జి.పాలిమర్స్ యాజమాన్యం కంచె నిర్మాణం చేపట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక్కడి శ్మశానవాటిక స్థలాన్ని ఆనుకొని ఉన్న కంపెనీ స్థలంలో కంచె వేయడానికి మంగళవారం సంస్థ అధికారులు సిబ్బందితో చేరుకున్నారు. విషయం తెలుసుకున్న గ్రామపెద్దలు గంట్ల పెంటారావు, రాపర్తికన్నా, యర్రా నాగరాజు, నాగిశెట్టి అప్పలనాయుడు, మాధవరావు, మహేశ్ తదితరులు అక్కడికి చేరుకుని అధికారులతో మాట్లాడారు. కంచె వేసే ప్రదేశం శ్మశానవాటికకు చెందినదని, గతంలో కంపెనీ ఉన్నతాధికారులు దీన్ని ఆమోదించారని తెలిపారు. శ్మశానం కోసం వదిలేసిన స్థలాన్ని మినహాయించి కంచెను నిర్మించుకోవాలని కోరారు. సుమారు 40వేల మంది ప్రజలు వినియోగించే శ్మశానవాటికను కుంచించేస్తే భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఎల్.జి.పాలిమర్స్ ప్రతినిధులు మాట్లాడుతూ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని వారి అనుమతి మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. కాలనీ పెద్దలు మాట్లాడుతూ జీవీఎంసీ అధికారులు పరిశీలించి వెంటనే శ్మశానవాటిక స్థలం చుట్టూ కంచె వేయించాలని కోరారు.



ఎల్‌జీపాలిమర్స్ అధికారితో మాట్లాడుతున్న గంట్ల పెంటారావు, రాపర్తి కన్నా, యర్రా నాగరాజు తదితరులు

పెందుర్తి

గోపాలపట్నంలో సినిమాలు
నరసింహ: ఒక్క క్షణం, శ్రీనరసింహ: 2 కంట్రీస్, సుకన్య: 10 (టెన్), సౌజన్య: హలో, శంకర: ఎంసీఏ, సత్యం: ఒక్క క్షణం, మౌర్య: ప్రాజెక్ట్-2

గాజువాకలో సినిమాలు
కన్య: ఎంసీఏ, శ్రీకన్య: 2 కంట్రీస్, శ్రీకన్య హెవెన్ : ప్రాజెక్ట్-2, లక్ష్మీకాంత్: ఒక్క క్షణం లక్ష్మి: ఒక్క క్షణం విశేష్: ఒక్క క్షణం, మినీ మోహినీ: మామ ఓ చందమామ, మోహినీ (35ఎంఎం): హలో, మోహినీ (70ఎంఎం): టైగర్ జిందాహై

సినిమాలు
లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: ఎంసీఏ
స్క్రీన్ 2: హలో, ఒక్క క్షణం

సంక్షేమ పథకాలతో సంతృప్తి సాధన

జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు





బంగారమ్మపాలెంలో గర్భిణీల సీమంతంలో పాల్గొని ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే బండారు ; ఆరిపాకలో ఉచిత వైద్య శిబిరం

సబ్బవరం, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాల ద్వారా ప్రజలను సంతృప్తి పరచడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా విధానమని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం సబ్బవరం మండలం బంగారమ్మపాలెం గ్రామంలో ఏర్పాటైన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఆయన ముఖ్యాతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 8వేల కోట్లతో ఓ సంస్థతో ఒప్పందం కుదిరిందన్నారు. కావలసిన నీటిని తాటిపూడి, మేహాద్రిగెడ్డ ప్రాజెక్టుల నుంచి అందిస్తారన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన గర్భిణీల సీమంతం కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. కేజీబీవీ విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

★ మొదటి రోజున సబ్బవరం మండలం గొట్టివాడ, ఆరిపాక, బంగారమ్మపాలెం, గాలిభీమవరం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. గొట్టివాడతో ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే ఆన్‌లైన్ చేసేందుకు మీసేవా కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకు వచ్చారు. వైద్య శిబిరాలు, పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు ఉచితంగా అందజేశారు.

పెందుర్తి : జన్మభూమి మన ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఎస్ఆర్‌పురం గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్తగా మంజూరైన 23 రేషను కార్డులను లబ్ధిదారులకు అందచేశారు. కొందరు మహిళలు తమకు గృహనిర్మాణ పథకాలు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అర్హులైనవారందరికీ తప్పక మంజూరు చేస్తామన్నారు. తొలుత రూ. 15లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయం భవనం, రూ.35 లక్షలతో నిర్మించిన నీటి ట్యాంకు, రూ. 5లక్షలతో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీనారాయణరావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి కల్యాణ చక్రవర్తి, మండల ప్రత్యేకాధికారిణి పి.ప్రసన్నవాణి, తహసీల్దార్ లాలం సుధాకర్‌నాయుడు, సర్పంచి దూది సుందరమ్మ, ఎంపీటీసీ సంతోషికుమారి, తదితరులు పాల్గొన్నారు. ★ గుర్రమ్మపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నూతన పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, సర్పంచి అక్కిరెడ్డి అర్జునమ్మ చినరమణ, తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట జడ్పీ పాఠశాలలో..

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట జడ్పీ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జన్మభూమి-మావూరు కార్యక్రమానికి బండారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాము చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు కులాలు-మతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి అశాంతిని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇన్‌ఛార్జి జోనల్ కమిషనరు చుక్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గంట్ల పెంటారావు, లెక్కల నాయుడు, గంట్ల దేముడు, మామిడి దుర్గాప్రసాద్, దమరసింగు శ్రీదేవి, ఈశ్వరరావు, చుక్కకృష్ణ, ఏసీపీ రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కొత్తరేషన్‌కార్డుని అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

పెదముషిడివాడ(పరవాడ), న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు అన్నారు. పెదముషిడివాడలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని వీరు ప్రారంభించారు. అనంతరం 24 మందికి పింఛన్లు, 16 మందికి రేషన్‌కార్డులు, 140 మంది విద్యార్థులకు రూ.1.68 లక్షల చంద్రన్న బీమా ఉపకార వేతనాలు, 68 డ్వాక్రా సంఘాలకు రూ.5.88 లక్షల వడ్డీ రాయితీ పంపిణీ చేశారు. నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు, మండల ప్రత్యేకాధికారి విజయప్రసాద్, ఎంపీడీవో కరుణకుమారి, సర్పంచి బంధం నూకరత్నం, ఎంపీటీసీ సభ్యురాలు సాలాపు అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు. ★ ఈ.భోనంగి పంచాయతీ పరిధి బొడ్డపువానిపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు, జడ్పీటీసీ సభ్యుడు పైలా పాల్గొన్నారు. చంద్రన్న బీమా పథకంలో భాగంగా 65 మంది విద్యార్థులకు రూ.75వేల ఉపకార వేతనాలు, 39 డ్వాక్రా సంఘాలకు రూ.2.45 లక్షల వడ్డీ రాయితీ, 10 మందికి పింఛన్లు, ముగ్గురికి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు గొర్లె శ్రీనివాస్, తహసీల్దారు మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



ఈ.భోనంగిలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మాసవరపు, జడ్పీటీసీ పైలా

కాలువలో స్తంభం... నిలిచిపోతున్న మురుగు

నరవ (వేపగుంట), న్యూస్‌టుడే

★ 57వ వార్డు పెదనరవ దుర్గానగర్ కాలనీ పరదేశిమాంబ ఆలయం సమీపంలో కాలువలో విద్యుత్తు స్తంభం ఉండటంతో మురుగునీరు నిలిచిపోతోంది. తీవ్ర దుర్గంధం వ్యాపించడంతో పాటు దోమలు అధికమై తీవ్ర అవస్థలు పడుతున్నాం. **– జె.సతీష్, పెదనరవ**

సమాధానం: కాలువలోని స్తంభాన్ని పక్కకు తీయించేలా చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతానికి మురుగు సమస్యను పరిష్కరిస్తాం.**– సోమన్నారాయణ, జోన్–5 జోనల్ కమిషనరు.**

నెలలుగా వెలగని దీపం



★ జీవీఎంసీ 55వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం ఆంధ్రాబ్యాంకు సమీపంలోని ఎస్ఎస్-28బి-9 నెంబరు గల వీధి దీపం కొద్ది నెలలుగా వెలగడం లేదు. రాత్రి అయితే చీకటి కమ్మేయడంతో శునకాల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం.

– సత్య, దేశపాత్రునిపాలెం

సమాధానం: మీ ప్రాంతంలోని వీధి దీపానికి త్వరలోనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవడానికి చర్యలు తీసుకుంటాం. **– సోమన్నారాయణ, జడ్సీ**

సాలాపువానిపాలెం రహదారికి మోక్షమెప్పుడు

సబ్బవరం, న్యూస్‌టుడే



★ సబ్బవరం మండలం గొట్టివాడ శివారు సాలాపువానిపాలెం గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా శిథిలమయింది. ధూళి రేగిపోతోంది. రాకపోకలు సాగించలేకపోతున్నాం. **– వి. అప్పారావు గొట్టివాడ,**

సమాధానం: మీ ప్రాంతంలోని రహదారికి నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. **–జి.సత్యనారాయణ, జడ్పీటీసీ, సబ్బవరం**

మీ ప్రాంతంలోని పారిశుద్ధ్యం, రహదారి, వీధి దీపాలు, మురుగు, తదితర సమస్యలపై చిత్రాలను పంపాల్సిన వాట్సాప్ నెంబర్లు

పెందుర్తి, వేపగుంట	90598 98721
సబ్బవరం	80085 74807
పరవాడ	99890 07614

రైతుబజారులో కూరగాయల ధరలు

పెందుర్తి రైతుబజారులో మంగళవారం నాటి కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి. అల్లం రూ. 36, మామిడి అల్లం రూ. 40, ఆనపకాయ కిలో రూ. 12ఆగాకర (హైబ్రిడ్) 42, దేశవాళీ 64, బీన్స్ 42, బీన్స్ పిక్కలు 60, గ్రీన్‌పీస్ 44, అరటికాయలు (చిన్నవి) 6, (పెద్దవి) 7, బీట్‌రూట్ 24, బెండ 34, బరబాటీ 28బీరకాయ 48, వంకాయలు 24, క్యారెట్ 40, గాజర్ 32 , క్యాబేజీ 14, ఎరుపు 22, క్యాలీఫ్లవర్ 12, బ్రకోలి 56, చామ 30, క్యాప్సికం 34, దేవుడు చిక్కుడు 32 , (పొడుగు) 26 (పొట్టి), బద్ద చిక్కుడు 28, గోరు చిక్కుడు 26, దొండకాయలు 34, దోసకాయలు 14, మిర్చి (తెల్లవి) 26, (నల్లవి) 28, బజ్జీ మిర్చి 34, కాకర 28కీరదోస 16, ఉల్లిపాయలు 40, ఉల్లికాడలు కిలో 40, టమోటా 10, బంగాళ దుంపలు 8, పొటాల్స్ 54, కర్రపెండలం 18 , ములక్కాడలు 75, చిలగడ దుంపలు 20వెల్లుల్లి 32 (చిన్నవి), 42 (పెద్దవి), కంద 32, పొట్లకాయలు 16, నిమ్మకాయలు 35, కరివేపాకు 40, ముల్లంగి 16, బొప్పాయి 20, ఉసిరి (హైబ్రిడ్) 40, కోడిగుడ్డు 4, కూరపెండలం 30.

డ్వాక్రా బజారులో అమరావతి స్పైసస్

వేపగుంట, న్యూస్‌టుడే : ఆంధ్రా విశ్వవిద్యాలయం మైదానంలో జరుగుతున్న డ్వాక్రాబజారులో 70వ వార్డు వరలక్ష్మినగర్‌కు చెందిన అమరావతి స్పైసస్ సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌కు స్పందన లభించిందని సంస్థ ప్రతినిధులు సూర్యకుమారి, రమణమ్మ తెలిపారు. స్టాల్‌లో 8 రకాల సేంద్రియ పప్పుదినుసులు, పలు రకాల స్పైసస్ దినుసులను అందుబాటులో ఉంచామన్నారు. దీనికి నగరవాసుల నుంచి స్పందన బాగుందన్నారు. డ్వాక్రా బజారులో పాల్గొన్నందుకు ధ్రువపత్రాన్ని నిర్వాహక అధికారులు అందజేశారని పేర్కొన్నారు.



స్టాల్‌లో నిర్వాహకులు సూర్యకుమారి, రమణమ్మ



చంద్రన్న బీమా బాండ్లను అందజేస్తున్న రౌతు శ్రీనివాసరావు

2వేల మందికి చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 56వ వార్డు పరిధి లంకెలపాలెం గ్రామానికి చెందిన 2వేల మందికి ప్రభుత్వం చంద్రన్న బీమా బాండ్లను మంజూరు చేసింది. స్థానిక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు వీటిని జిల్లా తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి రౌతు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. జన్మభూమి కమిటీ సభ్యులు గుర్రం రాజు, తురసాల శ్రీను, రౌతు మూర్తి, అప్పి కొండ నర్శింగరావు, అర్జున్, బొండా రమణ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ-లంకెలపాలెం రహదారికి మరమ్మతులు

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ-లంకెలపాలెం ప్రధాన రహదారిపై పడిన గుంతలకు ఎట్టకేలకు అధికారులు మరమ్మతులు ప్రారంభించారు. గత కొద్ది నెలలుగా ఈ రహదారి శిథిలమై గుంతలు పడ్డాయి. నిత్యం వాహనాలు, ఫార్మా కార్మికులు, ఉద్యోగులతో రద్దీగా ఉండే ఈ మార్గంలో గుంతల కారణంగా రాకపోకలు సాగించడానికి నానా అవస్థలు పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారి దుస్థితిపై '8.కి.మీ...అష్టకష్టాల ప్రయాణం' శీర్షికతో గతనెల 26న 'ఈనాడుమినీ'లో వచ్చిన కథనానికి అర్‌అండ్‌బి అధికారులు స్పందించారు. రహదారిపై గుంతలకు తారు, నల్లపిక్క మిశ్రమంతో మరమ్మతులు చేపట్టడంతో కష్టాలు తీరాయని పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల్లో పనులు పూర్తవుతాయని అధికారులు వెల్లడించారు.



టీయూ 142 వీక్షణ.. హృద్యంగా సాగేలా...

- యుద్ధ విమానం మ్యూజియంలో కొన్ని లోపాలు
- మార్పులు, చేర్పులు చేస్తున్న అధికారులు
- మెరుగు పరిస్తే మరింత మధురానుభూతి



మ్యూజియం లోపల విమాన చరిత్ర తెలిపే పోస్టర్లు

టీయూ 142 భారత అమ్ముల పొదిలో ప్రధానమైన యుద్ధ విమానం. దాదాపు 29 సంవత్సరాల పాటు సేవలందించిన ఈ విమానాన్ని కురుసుర జలాంతర్గామికి ఎదురుగా కొలువుదీర్చిన విషయం విదితమే. ఇటీవలే ఇది సందర్శకులకు అందుబాటులోకొచ్చింది. అప్పటికి విమాన మ్యూజియం పనులు సకాలంలో పూర్తి కాలేదు. ఇంకా చాలా అంశాలు సందర్శకులకు అందుబాటులోకి రాలేదు. మరికొన్ని ఇబ్బందులూ ఉన్నాయి. వీటన్నిటిని సరిజేస్తే వీక్షకులకు కనువిందే.

– న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం



హోలోగ్రఫీలో కనిపిస్తున్న యుద్ధ విమానాన్ని వీక్షిస్తున్న సందర్శకులు

రెక్కలను మూసేసిన ఏరో వంతెన

యుద్ధ విమానంలో ఒక వైపు రెక్కలను ఏరో వంతెన మూసేసింది. ఈ కారణంగా ముందు నుంచి చూస్తే విమానం మొత్తం కనిపించడం లేదు. ఈ ఏరో వంతెన ద్వారానే విమానంలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ఇపుడు దీన్ని అధికారులు తొలగించి విమానం వెనుక భాగంలోకి మార్చనున్నారు. ఈ పనులు ప్రారంభమయ్యాయి. వంతెనను వెనక్కి మారిస్తే బాగుంటుందన్న సందర్శకుల సూచనలకు అధికారులు ప్రాధాన్యం ఇచ్చారు. కూర్చొనేందుకు బల్లలు ఏర్పాటు చేయాలని సందర్శకులు సూచిస్తున్నారు. మరుగుదొడ్ల సదుపాయం లేదు. కాఫీ షాప్, సావనీర్ దుకాణం ఇంకా ప్రారంభం కాలేదు. తాగు నీరు అందుబాటులో లేదు. సిమ్యులేషన్ ఆటల ధరలు అధికంగా ఉన్నాయని మరో అభిప్రాయం. వర్షం వస్తే ఎక్కడ నిలబడాలో తెలియని పరిస్థితి.





ఏరో వంతెనపైకి వెళుతూ...

ఇలా ఉంటే..

యుద్ధ విమానాన్ని చూడడానికి ముందు దాని చరిత్రను తెలుసుకునేలా మ్యూజియం ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ప్రత్యేక డోమ్‌ను నిర్మించి చరిత్ర తెలిపేలా ఆరు జోన్లను ఏర్పాటు చేశారు. విమాన పుట్టుపూర్వోత్తరాలు, భారత సైన్యంలోకి ప్రవేశం, యుద్ధ విమాన సామగ్రి, మిస్సైల్స్, శత్రుదేశ జలాంతర్గాములపై ప్రయోగించే బాంబులు తదితరాలను తెలిపేలా ఆకర్షణీయ చిత్రాలు, బొమ్మలను అమర్చారు. ఇంత వరకు బాగానే ఉన్నా సందర్శకులు ఆయా అంశాలను చదువుకొని తెలుసుకోవాలంటే ఎంతో కష్టం. సందర్శకుల తాకిడి అధికంగా వున్న సమయంలో అసలు కుదరదు. వాటిని క్షుణ్ణంగా వివరించే గైడ్‌లను కానీ ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని సందర్శకులు సూచిస్తున్నారు.

★ విమానం గురించి పూర్తిగా తెలుసుకోలేకపోవడం వల్ల చాలామంది అసంతృప్తికి లోనవుతున్నారు. ఇందుకు ఇన్ఫోటెయిన్‌మెంట్ విధానాన్ని ఏర్పాటు చేయాలని మొదట్లోనే అనుకున్నారు. ఈ విధానంలో చరవాణి ద్వారా విమానం గురించిన వివరాలను వినే ఏర్పాటు చేస్తారు. దీనికి మరి కొంత సమయం పట్టొచ్చని అధికారులు చెబుతున్నారు.

పది నిమిషాల వీడియో..

సందర్శకులు యుద్ధ విమాన చరిత్రను చదవడం, బొమ్మలు, పరికరాలను చూడడం ఒక ఎత్తయితే. దాని పుట్టుక, అందించిన సేవలు, విశాఖకు మ్యూజియంగా రావడానికి ముందు పరిస్థితులు, యుద్ధ విమానం ఏర్పాటు, పాల్గొన్న యుద్ధాలు, అందించిన సేవలు తదితరాలతో 10 నిమిషాల నిడివి కలిగిన వీడియోను ప్రదర్శిస్తారు. ఇందుకు డోమ్ చివర్లో ఏవీ గదిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ చిత్రం చూసిన అనంతరం సందర్శకులు విమానాన్ని చూడవచ్చు. ఈ సదుపాయం ఇంకా అందుబాటులోకి రాలేదు. దీనికి కొద్ది రోజుల సమయం పట్టే అవకాశం ఉంది.

సిమ్యులేటర్ గేమ్‌లు..

ప్రస్తుతం మూడు సిమ్యులేటర్ గేమ్‌లను యుద్ధ విమాన మ్యూజియం వద్ద అందుబాటులోకి తెచ్చారు. ఆరు సీట్ల 9డి వీఆర్ గేమ్, ఈగల్ ఫ్లైట్ సిమ్యులేటర్, 720 డిగ్రీల మోషన్ ఫ్లైట్ సిమ్యులేటర్ గేమ్‌లు ఇక్కడ ఏర్పాటు చేశారు. ఆరు సీట్ల 9డి వీఆర్ గేమ్ రూ.100 కాగా, మిగిలిన రెండు గేమ్‌లకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారు. సిమ్యులేటర్‌ను వుడా పీపీపీ విధానంలో ఏర్పాటు చేసింది.



లోపల భాగంలో ఫొటో దిగుతూ



రూ.20కోట్ల విలువ చేసే ఎయిర్ క్రాఫ్ట్ ప్రధాన ఇంజిను

రెండు రోజుల్లో 8,500 మంది

యుద్ధ విమానం ప్రారంభించిన నాటి నుంచి పెద్ద ఎత్తున సందర్శకులు తరలివస్తున్నారు. డిసెంబరు 31న 4 వేల మంది, జనవరి 1న 4,500 మంది చొప్పున సందర్శించారు. ప్రతి రోజు వేల మంది సందర్శించే అవకాశం ఉంది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సందర్శనకు అవకాశం కల్పించారు. అయిదేళ్లలోపు చిన్నారులకు టిక్కెట్ లేదు. 5 నుంచి 14 ఏళ్లలోపు వారికి రూ.40, పెద్దలకు రూ.70 చొప్పున టిక్కెట్టు ధర ఉంది.



విమాన పరికరాల విభాగం

మూడో కన్ను..

మ్యూజియం నిర్వహణలో టిక్కెట్ల విక్రయం, సందర్శకుల నియంత్రణ ప్రధానమైనవి. ఈ వ్యవహారాన్ని ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగిస్తుంటారు. భద్రతను సెక్యూరిటీ ఏజెన్సీలు నిర్వహిస్తాయి. ఈ తరుణంలో లోనికి ఎందరు వస్తున్నారో లెక్కించేందుకు మూడో కన్నును ఏర్పాటు చేస్తున్నారు. అదే ఫ్లాప్ బేరియర్ హెడ్ కౌంటింగ్ స్మార్ట్ సిస్టమ్. ఇందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి.



సిమ్యులేటర్ గేమ్స్ వీక్షిస్తూ...



వివరిస్తే బాగుండు. . : మ్యూజియం ఏర్పాటు, అలంకరణ అంతా బాగుంది. కానీ డోమ్ లోపల ఏర్పాటు చేసిన యుద్ధ విమానం విభాగాలకు సంబంధించి సమగ్రంగా వివరించే వ్యక్తులు, ఇతర ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది. యుద్ధ విమానం చూశామనే ఆనందం ఉన్నా వివరాలు పూర్తిగా తెలుసుకోలేకపోయామన్న వెలితి మిగిలింది.

– కె.శివ, శ్రీమన్నారాయణ, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, హైదరాబాద్



ప్రజల సూచనలు తీసుకుని.. మెరుగుపరుస్తాం.. : సందర్శకులకు మరింత మెరుగైన వసతులు కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. వారి సూచనలు తీసుకొని ప్రస్తుతం ఏమైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుతున్నాం. అన్ని విభాగాలు పూర్తయిన తరువాత వీక్షిస్తే మంచి అనుభూతి కలుగుతుంది. యుద్ధ విమానం వీక్షించిన ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందుతుంది. ఇది మన దేశ సంపద. దేశంలోనే టీయూ 142 గొప్ప మ్యూజియంగా నిలుస్తుంది.

– లెఫ్టినెంట్ కమాండర్ ఎన్.రమణకుమార్, టీయూ 142 మ్యూజియం ఇన్‌ఛార్జి

ఆరోగ్య ప్రదాయిని.. బర్ ఆపిల్

జిల్లా వ్యాప్తంగా 30 ఎకరాల్లో సాగు

ప్రోత్సహిస్తున్న ఉద్యానశాఖ అధికారులు





ఒకప్పుడు మన్యం ప్రాంతాల్లో పండే ఆరోగ్య ప్రదాయినిగా పేరున్న బర్ ఆపిల్ ప్రస్తుతం ఇతర ప్రాంతాలకు అందుబాటులోకి వస్తోంది. సబ్బవరం మండలం ఆరిపాక, దేవీపురం గ్రామాల్లో ఈ తోటలు సాగవుతున్నాయి. దీన్ని ఆపిల్ బర్, బర్ ఆపిల్, గ్రీన్ ఆపిల్ అని పిలుస్తారు. రేగుజాతికి చెందిన ఈ పండ్ల తోటలను జిల్లాలోని సబ్బవరం, చీడికాడ, కె.కోటపాడు, దేవరాపల్లి, మాడుగుల మండలాల్లో 30 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. తేమ శాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ పంట పండుతుంది. దీనికి జిల్లా వాతావరణం అంత అనుకూలం కాదు. గాలిలో తేమ 75 శాతం వరకు ఉంటుంది. అయినా ఈ వాతావరణంలో దిగుబడి ఏవిధంగా ఉంటుందో తెలుసుకునేందుకు ఈ తోటలను అధికారులు ప్రోత్సహిస్తున్నారు.

– న్యూస్‌టుడే, సబ్బవరం

సబ్బవరం మండలం దేవీపురంలో రెండు ఎకరాల్లో, ఆరిపాకలో 60 సెంట్లలో ఈ తోటలు పెంచుతున్నారు. గతేడాది బర్ ఆపిల్ మంచి కాపునకు వచ్చాయని రైతులు చెబుతున్నారు. గత రెండేళ్లతో పోల్చి చూస్తే ఈ ఏడాది అధిక దిగుబడి వచ్చిందని అంటున్నారు. చలి ఎక్కువగా ఉంటేనే కాపు ఎక్కువగా కాస్తుందని వివరిస్తున్నారు. ప్రసుతం బర్ ఆపిల్‌కు మార్కెట్ బాగుంది. తోట దగ్గర కిలో రూ.60 పలుకుతోంది. బయట మార్కెట్‌లో రూ. 80 వరకు ధరల పలుకుతోంది.

పోషక విలువలు మెండు: బర్ ఆపిల్ ..పోషక విలువలు కలిగిన పండు అని ఉద్యానశాఖ అధికారిణి రాధిక చెబుతున్నారు. 100 గ్రాముల పండులో 76 గ్రాముల కేలరీలు ఉంటాయి. 20.2 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 1.2 గ్రాముల ప్రోటీన్లు, 0.2 గ్రాముల కొవ్వు ఉంటాయి. విటమిన్ సి 69 మిల్లి గ్రాములు, పొటాషియం 250 మి.గ్రాములు, నియాసిన్ 0.9 మి.గ్రాములు, విటమిన్ 'బి6' 0.1మి.గ్రాము, మాంగనీస్ 0.1మి.గ్రాము, ఐరన్ 0.5మి.గ్రాములు ఉంటాయి.

ఉపయోగాలు ఇవీ..: ఈ పండు నిద్రలేమిని అరికడుతుంది. యాంటీ బయాటిక్‌గా కూడా పనిచేస్తుంది. కేన్సర్‌ను అరికట్టే గుణం కూడా దీనికి ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు.



మూడు సంవత్సరాలుగా పంట పండిస్తున్నా: హుద్‌హుద్ తుపాను అనంతరం 60 సెంట్ల స్థలంలో 60 బర్ ఆపిల్ మొక్కలు వేశా. మొదటి రెండు సంవత్సరాలు అంతగా కాపు రాలేదు. ఈ ఏడాది చలి ఎక్కువగా ఉండటంతో తోట విపరీతంగా కాసింది. కాయల బరువుకు కొమ్మలు కూడా విరిగిపోతున్నాయి. కొనుగోలు దారులు మా వద్దకే వచ్చి కిలో రూ. 60 చొప్పున కొనుక్కుని వెళ్తున్నారు. –దొడ్డి ప్రకాశరావు, ఆరిపాక, రైతు



రైతులకు 50 శాతం రాయితీ : జిల్లాలో 50 శాతం రాయితీపై 30ఎకరాల్లో బర్ ఆపిల్ తోటలు వేయించాం. గాలిలో తేమ తక్కువగా ఉన్న ప్రదేశాల్లో వచ్చినంత దిగుబడి ఇక్కడ రావడం లేదు. అయినా ఈ ఫలాలకు మంచి గిరాకీ ఉంది. ఎకరానికి రెండున్న టన్నుల పండ్ల ఉత్పత్తి రావాలి. ఆ విధంగా వస్తే ఎకరానికి రూ.1.5లక్షల రాబడి వస్తుంది. జిల్లాలో ఒకటిన్నర నుంచి రెండు టన్నుల వరకు మాత్రమే దిగుబడి వస్తోంది. దీన్ని బట్టి చూస్తే ఎకరానికి ఏడాదికి రూ.90వేల నుంచి రూ. లక్ష వరకు ఆదాయం వస్తుంది. వాతావరణ పరిస్థితుల అనుకూలతను బట్టి పంట దిగుబడి ఆధారపడి ఉంటుంది.

–జి.రాధిక, జిల్లా ఉద్యానశాఖ అధికారిణి, విశాఖపట్నం



ఆర్‌కే బీచ్‌లో ధ్వంసమైన తీర ప్రాంతం

సాగర తీరం... విలవిల

అలల తాకిడికి.. అందాల విశాఖ సాగర తీరం విలవిల్లాడుతోంది. కోస్టల్ బ్యాటరీ నుంచి వైఎంసీఏ వరకు పలు చోట్ల ప్రమాదకర పరిస్థితులు చోటు చేసుకున్నాయి. హవామహల్ ఎదురుగా, నోవోటెల్ ఎదురుగా పలు చోట్ల తీరం కోతకు గురవుతోంది. దీంతో కొన్ని చోట్ల ఇసుక తిన్నెలు మాయమై రాళ్లు బయటపడుతున్నాయి. మరి కొన్ని చోట్ల రహదారి వరకు కోతకు గురైన ఆనవాళ్లు ఉన్నాయి. తగిన చర్యలు తీసుకోకుంటే ఏదో ఒక సమయంలో సమస్య తలెత్తవచ్చుననే ఆందోళన వ్యక్తమవుతోంది.

– న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం



అలల ఉద్ధృతిని తగ్గించేందుకు వేసిన రాళ్లు

సూక్ష్మ లోపం.. కాదు శాపం

హేళన చేస్తే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాసటగా నిలవాలి

మానసిక నిపుణుల సూచనలు

న్యూస్‌టుడే, పెందుర్తి

ప్రకాశ్ (పేరు మార్చాం) నగరంలోని ఓ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి 'ర' అనే అక్షరాన్ని 'ల'గా పలుకుతుంటాడు. ర అనే పేరు ఉన్న వారితో సరిగా మాట్లాడేవాడు కాదు. స్నేహితులు అతన్ని హేళన చేసేవారు. దీంతో ఆత్మన్యూనత పెరిగింది. ఎవరితోనూ సరిగా కలిసేవాడు కాదు. తల్లిదండ్రులు అతని పరిస్థితి గమనించి వైద్యుని వద్దకు తీసుకెళ్లారు. నాలుగు నెలల కౌన్సెలింగ్‌తో ప్రకాశ్ ఆ బాధ నుంచి బయటపడ్డాడు.

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఆర్ఐఎన్ఎల్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ గేట్‌వే హోటల్‌లో ఈ నెల 5, 6 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్టు సొసైటీ విశాఖ విభాగ ఛైర్మన్, ఆర్ఐఎన్ఎల్ కమర్షియల్ డైరెక్టర్ ప్రబిర్‌రాయ్ చౌదురి పేర్కొన్నారు. బీచ్ రోడ్‌లోని ఓ హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంపాక్ట్ 2018 పేరుతో జరగనున్న సదస్సు వివరాలను వెల్లడించారు. కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ)లో దాదాపు లక్ష మంది సభ్యులుగా ఉన్నారన్నారు. ఐటీ రంగంలోని నిపుణులు, విద్యార్థులు, విద్యా సంస్థలు, పరిశ్రమలకు సేవలందించే ప్రక్రియలో భాగంగా ఏటా జాతీయ సదస్సులు, ప్రతి మూడేళ్లకోసారి అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తోందన్నారు. ఈ ఏడాది ఇంపాక్ట్ సదస్సులో ఐటీ రంగానికి సంబంధించిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మెషిన్ లెర్నింగ్, కృత్రిమ మేధ, బ్లాక్ చైన్ టెక్నాలజీ, బిగ్ డాటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితరాలపై నిపుణులైన ఆచార్యులు, ప్రముఖులు వివరిస్తారన్నారు. సీఈవోలు, సీఐవోలు, ఐటీ వృత్తిదారులు, ఐటీ నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలు, విద్యార్థులు, స్టార్టప్ కంపెనీలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొనవచ్చునన్నారు. పరిశోధన పత్రాల ప్రదర్శనకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.ఎస్.అవధాని, ఆర్ఐఎన్ఎల్ జీఎం కె.వి.ఎస్.ఎస్.రాజేశ్వరరావు, ఏజీఎం అనింద్య పాల్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సు వివరాల జాబితాను విడుదల చేస్తున్న ప్రబిర్‌రాయ్‌చౌదురి తదితరులు

లారీ ఢీకొని ఒకరి దుర్మరణం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం జోడుగుళ్ల కూడలి వద్ద అనకాపల్లి - ఆనందపురం జాతీయ రహదారిపై మంగళవారం లారీ ఢీకొని సబ్బవరం గ్రామానికి చెందిన గండి నాయుడు (35) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గండినాయుడు టీ తాగేందుకు జోడుగుళ్ల కూడలికి వచ్చి తిరిగి ఇంటికెళ్తున్నపుడు అనకాపల్లి నుంచి పెందుర్తి వెళ్తున్న లారీ ఢీకొంది. గండినాయుడు వెనక చక్రం కింద పడి నలిగి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇతనికి ఇటీవల పెళ్లి సంబంధం కుదిరిందని తండ్రి సన్నిబాబు తెలిపారు. ఇంతలోనే ఈ దారుణం జరిగిపోయిందని విలపించాడు.



మృతుడు గండినాయుడు (పాత చిత్రం)

'జన్మభూమి'కి శ్రీకారం

- ✦ పాయకరావుపేట, చోడవరం నియోజకవర్గాల్లోని సభలకు హాజరైన కలెక్టర్, జేసీ
- ✦ మంత్రుల నియోజకవర్గాల్లో కార్యక్రమాలు మొదలు
- ✦ నగరంలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సభలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న జన్మభూమి-మావూరు గ్రామసభలు మంగళవారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. నగర పరిధితో పాటు నర్సీపట్నం, ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గాల్లో 22 వార్డుల్లో సభలు తొలిరోజున నిర్వహించారు. మొదటిరోజు 116 గ్రామసభలకుగాను 114 నిర్వహించారు. రేషనుకార్డులు స్వల్పంగా పంపిణీ చేశారు. సంక్రాంతి కానుకలు, పింఛన్లు, చంద్రన్న బీమా బాండ్లను లబ్ధిదారులకు అందించారు.

✦ మంత్రి గంటా శ్రీనివాసరావు భీమునిపట్నం మండల పరిధిలోని కాపులుప్పాడలో జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు.

✦ మరో మంత్రి అయ్యన్నపాత్రుడు నాతవరం మండల పరిధిలో జరిగిన సభలో పాల్గొన్నారు.

✦ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చోడవరం మండలం అడ్డూరులో జరిగిన సభలోను, జేసీ డాక్టర్ జి.సృజన నక్కపల్లి మండల పరిధిలో జరిగిన సభలోను పాల్గొన్నారు. ✦ విశాఖ డివిజన్ ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ కమిషనర్ వై.వి.అనూరాధ భీమునిపట్నం మండల పరిధిలో జరిగిన సభలో పాల్గొన్నారు.

✦ విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌తో పాటు ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి పాల్గొన్నారు. మిగతా నియోజకవర్గాల పరిధిలో జరిగిన సభల్లో ఆయా నియోజకవర్గ శాసనసభ్యులు సభలకు హాజరయ్యారు. ఎంపీ అవంతి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు ఆయా సభలకు హాజరయ్యారు.

భారీగానే వినతులు...: తొలిరోజు వినతులు భారీగానే వచ్చాయి. ఎన్ని వచ్చాయన్న విషయం రాత్రి పొద్దుపోయే వరకు జిల్లా కేంద్రానికి చేరలేదు. అయితే 136 సభల్లో కనీసం ఆరేడు వేలు వరకు అర్జీలు అందాయని తెలుస్తోంది. పింఛన్లు, ఇళ్లు, ఇతరత్రా వ్యక్తిగత అవసరాల కోసం భారీగా వినతులు వస్తున్నాయి. బుధవారం 123 గ్రామాలు, 24 వార్డుల్లో సభలను నిర్వహించేందుకు బృందాలు సిద్ధమవుతున్నాయి.



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ప్రత్యేక అధికారి వైవి అనూరాధ, సీపీఓ రామశాస్త్రి తదితరులు

అలసత్వం వద్దు: కలెక్టర్

సాయంత్రానికి కలెక్టరేట్‌కు చేరుకున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మండల స్థాయి అధికారులతో మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. తొలిరోజు సభల తీరుతెన్నులపై వివరాలను సేకరించారు. మండల ప్రత్యేక బృందాల పనితీరును వాకబు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సభల నిర్వహణలో అలసత్వం వహించొద్దని సిబ్బందికి సూచించారు. వినతులను వర్గీకరించి సాయంత్రానికి నివేదికలు పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో విశాఖ డివిజన్ ప్రత్యేక అధికారి వై.వి.అనూరాధ, సీపీవో రామశాస్త్రి, నిక్‌నెట్ శాస్త్రవేత్త పాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ యువజనోత్సవాలు



జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న ఏయూ రెక్టార్ ఆచార్య గాయత్రిదేవి

ఏయూ అవుట్‌గేట్, న్యూస్‌టుడే: జాతీయ సమగ్రత, సమైక్యతలకు ఎన్ఎస్ఎస్ దోహదం చేస్తుందని ఏయూ రెక్టార్ ఆచార్య గాయత్రిదేవి అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యువజనోత్సవాలను మంగళవారం ఉదయం టీఎల్ఎన్ సభాహాలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య గాయత్రిదేవి మాట్లాడుతూ సామాజిక సమస్యల పరిష్కారంలో ఎన్ఎస్ఎస్ పాత్ర వెలకట్టలేనిదన్నారు. కళాశాల స్థాయిలో ఎన్ఎస్ఎస్ పోటీల్లో గెలుపొందిన 46మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వక్తృత్వం, వ్యాసరచన, మిమిక్రీ, వ్యక్తిగత నాట్యం, బృంద నృత్యం, ఏకాంకిక నాటకం, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు సాయంత్రం జరిగిన కార్యక్రమంలో వీసీ ఆచార్య నాగేశ్వరరావు, రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు బహుమతులు అందించారు. విజేతలు రాష్ట్ర స్థాయి ఎన్ఎస్ఎస్ ఉత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఆర్.డి.సంపత్‌కుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారిణి భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన సంప్రదాయ నృత్యం



ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి)

మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య)

సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా)

రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

maa: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

GEMINI: **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO: **ఉదయం:** 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

నగరంలో ఈనాడు

- ★ ఉదయం 10 గంటలకు జగదాంబ వైసీపీ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి
- ★ ఆరిలోవ సాయి కళ్యాణ మండపంలో జన్మభూమి కార్యక్రమం, మంత్రి అయ్యన్న పాత్రుడు హాజరు
- ★ 10.30 గంటలకు చినవాల్తేరులో జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి
- ★ నోవాటెల్ హోటల్‌లో టైమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్, మంత్రి గంటా హాజరు
- ★ 11 గంటలకు ఏయూ కాన్వొకేషన్ హాల్‌లో రాష్ట్ర స్థాయి మహిళా ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవం
- ★ సాయంత్రం 4 గంటలకు పౌర గ్రంథాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి
- ★ 6 గంటలకు ద్వారకానగర్ బి.వి.కె.కళాశాలలో సహృదయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో కవిసమ్మేళనం
- ★ 6.03 గంటలకు ప్రేమసమాజంలో పాటే సంగీత విభావరి

తెరపై ఈనాడు

ప్రోజెక్ట్-జెడ్ : లీలామహల్,
ఒక్క క్షణం : కిన్నెర, విమాక్స్-1, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2
2 కంట్రీస్ : శ్రీరామా
ఇంద్రసేన: విమాక్స్-3
ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్) జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2
టైగర్ జిందా హై: రమాదేవి
జ్యూమంజి: వెల్కమ్ ది జంగిల్: శారద, శ్రీవెంకటేశ్వర
హలో: జోతి, సంగం, మెలోడి, ఊర్వశి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3
సప్తగిరి ఎల్ఎల్‌బీ: వెంకటేశ్వర, పరమేశ్వరి పిక్చర్ పేలస్
జవాన్ : విమాక్స్-2,
రాజాది గ్రేట్ : శ్రీకాంతి
నీ ప్రేమే నా ప్రాణం : గోకుల్

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 95; డ్రెస్‌డ్: 160; స్కిన్‌లెస్: 170.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 87; లైవ్: 109; డ్రెస్‌డ్: 158; స్కిన్‌లెస్: 180. (కిలోకి – రూపాయలలో)

తిరుమలదర్శిని

వసతి: రూ.500: ఫిబ్రవరి 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఖాళీలున్నాయి. రూ.100: ఫిబ్రవరి 26వ నుంచి 28వ వరకు ఖాళీలున్నాయి, శ్రీనివాసం (రూ.200): ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి, దర్శనం: రూ.300 (శీఘ్రదర్శనం): ఫిబ్రవరి 1 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి.

నోట్: దర్శన, వసతి వివరాలు : .జనవరి 6 నుంచి 31 వరకు గల సమాచారం మాత్రమే

కల్యాణ మండపం: తితిదే కల్యాణ మండపం జనవరి 15 నుంచి 30 వరకు ఖాళీలున్నాయి.

ప్రతీ మంగళవారం సెలవు

ఫోన్ నంబర్: తి.తి.దే. కల్యాణ మండపం: 2550265 **వెబ్‌సైట్:** ttdsevaonline.com

బల్క్ కార్గో రవాణాలో విశాఖ పోర్టు రికార్డు

ఈనాడు, విశాఖపట్నం: బల్క్ కార్గో రవాణాలో విశాఖ పోర్టు మరో రికార్డు నెలకొల్పింది. వైజాగ్ సీపోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇన్నర్ హార్బర్లో కొనసాగుతున్న ఇక్యూ-8, ఇక్యూ-9 జెట్టీల నుంచి డిసెంబరులో ఏడు లక్షల టన్నుల బల్క్‌ కార్గోను రవాణా చేసింది. ఒక్క నెలలో ఆ పరిమాణంలో రవాణా చేయడం ఇదే ప్రథమం. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 5.30 మిలియన్ టన్నుల బల్క్‌కార్గో రవాణా జరిగిందని, సంవత్సరాంతానికి ఏడు మిలియన్‌టన్నుల మార్కును దాటతామని ఆ సంస్థ సీఈవో రాగం కిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు.

వామనావతారంలో అప్పన్న దర్శనం



సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి మంగళవారం వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాపత్ ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో స్వామికి వేకువ జామున సుప్రభాత సేవ, ఆరాధనలు జరిగాయి. రాత్రి 7 గంటలకు స్వామి దర్శనాలు నిలుపు చేశారు. హరినామ సంకీర్తనలతో మాడ వీధుల్లో స్వామి తిరువీధి ఉత్సవం వైభవంగా జరిగింది.

అప్పన్న హుండీ ఆదాయం రూ.57.85 లక్షలు

శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.57,85,753 వచ్చినట్లు దేవస్థానం ఈవో కె. రామచంద్ర మోహన్ తెలిపారు. మంగళవారం దేవాలయంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. నగదుతో పాటు 24.180 గ్రాముల బంగారం, 3 కిలోల 480 గ్రాముల వెండి లభించినట్లు ఈవో తెలిపారు. భక్తులు సమర్పించిన ఈ మొత్తం ఆదాయం 13 రోజులదిగా పేర్కొన్నారు.

రెవెన్యూ శాఖలో 25 మందికి పదోన్నతులు

వన్‌టౌన్ : రెవెన్యూశాఖలో 25 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 18 మంది జూనియర్ సహాయకులు, టైపిస్టులు, వీఆర్వోలకు సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు కలెక్టరేట్‌తో పాటు ఆర్డీవో కార్యాలయాలు, తహసిల్దార్ కార్యాలయాల్లో సీనియర్ సహాయకులుగా నియమించారు. ప్రభుత్వ డ్రైవర్లు, ఆఫీసు సబార్డినేట్లుగా సేవలందిస్తోన్న ఏడుగురికి జూనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పించారు. వీరికి వివిధ మండలాలు, కలెక్టరేట్‌లో పోస్టింగ్‌లు ఇచ్చారు.

7న అనకాపల్లిలో 'మిస్టర్ విశాఖ 2018' పోటీలు

సీతంపేట : స్వామి వివేకానంద 155వ జయంతిని పురస్కరించుకొని జన జాగరణ సమితి నగర శాఖ, విశాఖ జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ నెల 7న అనకాపల్లిలో 'మిస్టర్ విశాఖ 2018' జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె. గురునాథరావు చెప్పారు. మంగళవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో విలేకరుల సమావేశంలో కరపత్రాల్ని విడుదల చేశారు. శరీర తూకాలు ఏడవ తేదీ మధ్యాహ్నం 3.30గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ సభ్యులు జి.స్వరూప్, అనుదీప్, కె. దామోదర్, సాయికిరణ్, మహమ్మద్ పాల్గొన్నారు.

అధో బృహత్ సిరలో ఐవీసీ జెల్లీ ఏర్పాటు

కేజీహెచ్‌లో విజయవంతంగా కోత, కుట్టు లేని క్లిష్టమైన చికిత్స

వన్‌టౌన్(విశాఖపట్నం), న్యూస్‌టుడే: విశాఖలోని కింగ్‌జార్జ్ ఆసుపత్రి కార్డియోథొరాసిక్ విభాగంలో అత్యంత క్లిష్టమైన చికిత్సను కోత, కుట్టు లేని పద్ధతిలో విజయవంతంగా వైద్యులు నిర్వహించారు. కేజీహెచ్ కార్డియోథొరాసిక్ విభాగ చీఫ్ టి.నారాయణరావు, సహాయ ప్రొఫెసర్లు డాక్టర్ ఎల్.హరివదన్, కె.మానిత, కార్డియాలజీ విభాగ ప్రొఫెసర్లు మల్లాది శ్రీనివాసరావు, ఆర్.వెంకటాచలం, సహాయ ప్రొఫెసర్ డాక్టర్ హేమమాలిని, ఎనస్తీషియా విభాగ సహాయ ప్రొఫెసరు డాక్టర్ ఎ.సతీష్‌కుమార్‌లతో కూడిన బృందం ఈ చికిత్సలో పాలుపంచుకుంది. రోగికి డిసెంబరు 22న ఆసుపత్రి వైద్య బృందం శస్త్రచికిత్స నిర్వహించింది. రోగి పూర్తిగా కోలుకోవడంతో ఒకటి రెండు రోజుల్లో ఇంటికి పంపనున్నారు. ఈ వివరాలను మంగళవారం డాక్టర్ హరివదన్ వెల్లడించారు. నర్సీపట్నంకు చెందిన కె.దేముడు (40) కాళ్ల వాపులు, తీవ్ర నొప్పులు, ఆయాసంతో బాధపడుతూ కేజీహెచ్‌లోని కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగ వైద్యులను సంప్రదించారు. ప్రాథమిక వైద్య పరీక్షల తర్వాత.. అతని కాలి నుంచి మూత్రపిండాల వరకూ ఉన్న అధో బృహత్‌సిర పూర్తిగా రక్తపు గడ్డలతో మూసుకుపోయినట్లు గుర్తించారు. దీని ప్రభావం ఊపిరితిత్తులు, ఇతర అవయవాల పనితీరుపై పడింది. ఇంట్రావీనస్ క్యాథెటరైజేషన్ (ఐవీసీ) పద్ధతిలో కోత, కుట్టు లేని చికిత్సను నిర్వహించి, బృహత్ సిరలోని రక్తపు గడ్డలు ఇతర అవయవాలకు వ్యాపించకుండా ఫిల్టర్ (జెల్లీ)ను ఏర్పాటు చేశారు. ఇలా చేయడం వల్ల మూత్రపిండాల నుంచి పైభాగంలోకి రక్తపు గడ్డలు వ్యాపించడాన్ని అడ్డుకోవచ్చని డాక్టర్ హరివదన్ తెలిపారు. ఇదే సమయంలో థ్రాంబోసిస్ పద్ధతిలో కాళ్ల రక్తనాళ్లలో ఉన్న రక్తపు గడ్డలను మందులతో కరిగించామన్నారు. ఈ చికిత్సను ఎన్టీఆర్ వైద్య సేవలో ఉచితంగా నిర్వహించామని, కేజీహెచ్‌లో రూ. 1.80 లక్షల వరకూ ఖర్చయిందని చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో అయితే ఈ తరహా చికిత్సకు రూ. 2 లక్షల నుంచి రూ. 2.50 లక్షల వరకూ వసూలు చేస్తారన్నారు. రోగికి ప్రాణాపాయం తప్పిందని, కాళ్ల వాపులతో పాటు ఆయాసం వంటి బెడద ఉండదని వివరించారు. ఈ తరహా చికిత్సలు రాష్ట్రంలో ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరెక్కడా ఇంతవరకు జరగలేదని ఆయన వివరించారు. చికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఎ.కృష్ణమూర్తి అభినందించారు.



కేజీహెచ్ కార్డియోథొరాసిక్ వార్డులో కోలుకుంటున్న దేముడు

తెరపై ఈనాడు

తాతా : ఒక్కక్షణం
సప్తగిరి : ఎంసీఏ
గణేశ్ : హలో
దుర్గా : ఎంసీఏ
(మధురవాడ)

భీమిలి

బాధిత కుటుంబానికి చేయూత

లక్ష్మీపురం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: లక్ష్మీపురం అగ్నిప్రమాద బాధితులైన కాళ్ల సన్యాసి, లక్ష్మీ కుటుంబానికి శ్రీఅయ్యప్ప సేవాపీఠం తరఫున బియ్యం నిత్యావసరాలను సర్పంచి కరుభక్త జోగినాయుడు మంగళవారం పంపిణీ చేశారు. పీఠం అధ్యక్షులు, మండల తెలుగుయువత అధ్యక్షులు గాడు తాతినాయుడు, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కనకల వెంకటరమణ పాల్గొన్నారు.

చందన స్వామికి భక్త నీరాజనం

అడివివరం, న్యూస్‌టుడే: కోరిన కోర్కెలు తీర్చి చల్లగా కాపాడే చందన స్వామికి భక్తులు హరినామ కీర్తనలతో నీరాజనం పలికారు. స్థానిక నృసింహదీక్షలు చేపట్టిన భక్తులు ఎన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి అప్పన్న స్వామికి అంగరంగ వైభవంగా అంబలం పూజ నిర్వహించారు. స్థానిక రామాలయం వీధిలో జరిగిన పూజా కార్యక్రమంలో స్థానికంగా నృసింహ దీక్షలు చేపట్టిన భక్త బృందాలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామిని అర్చించారు. అప్పన్న స్వామి నమూనా విగ్రహాన్ని అందంగా అలంకరించిన వేదికపై అధిష్ఠింపజేసి అష్టోత్తర శతనామార్చనతో ఆరాధించారు. గుమ్మడి పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజల్లో మాజీ కార్పొరేటర్ పాశర్ల వసంత కల్యాణి, తెదేపా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.



సుందరంగా అలంకరించిన వేదికపై అప్పన్న స్వామి నమూనా విగ్రహానికి పూజలు

గ్రామకంఠం భూములపై కలెక్టర్‌కు వినతి

అడివివరం, న్యూస్‌టుడే: గ్రామకంఠం భూములపై న్యాయం చేయాలని మంగళవారం తెదేపా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో అడివివరం తెదేపా నాయకులు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కోరారు. ఇటీవల స్థానిక నాయకులు సీసీఎల్ఏ అనిల్‌చంద్ర పునేఠా దృష్టికి సమస్య తీసుకువెళ్లారు. సీసీఎల్ఏ ఆదేశం మేరకు అడివివరం గ్రామ కంఠం భూములపై విచారణకు కమిటీని నియమిస్తామని కలెక్టర్ పేర్కొన్నట్లు పాశర్ల తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో 72వ వార్డు తెదేపా అధ్యక్షుడు పీవీ నరసింహం, నగర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి లండ శ్రీను, తదితరులు ఉన్నారు.

ఇథియోపియో వర్సిటీతో అవగాహన ఒప్పందం



ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న ఇరు సంస్థల ప్రతినిధులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఇథియోపియాలోని ప్రభుత్వ రంగంలో కొత్తగా నెలకొల్పిన వకేమో విశ్వవిద్యాలయం గీతం డీమ్డ్ వర్సిటీ మేధోసహకారాన్ని కోరుతూ మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకొంది. గీతం వీసీ ఆచార్య ఎం.ఎస్.ప్రసాదరావు సమక్షంలో వకేమో వర్సిటీ ఉపాధ్యక్షుడు(అకడమిక్ వ్యవహారాలు) డాక్టర్ అడెన్‌హైల్, గీతం రిజిస్ట్రార్ ఆచార్య ఎం.పోతరాజు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. వీసీ ప్రసాదరావు మాట్లాడుతూ గీతంలో ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ తదితర విభాగాల్లో 140కి పైగా కోర్సులు నిర్వహిస్తున్నామని, ఇథియోపియాతో కలిసి పనిచేయడానికి ఆసక్తితో ఉన్నామన్నారు. డాక్టర్ అడెన్‌హైల్ మాట్లాడుతూ వివిధ దేశాలకు చెందిన దాదాపు 17 వందల మంది విద్యార్థులు తమ వద్ద వృత్తి విద్యలు అభ్యసిస్తున్నారన్నారు. గీతం ప్రో-వీసీ ఆచార్య కె.శివరామకృష్ణ, అంతర్జాతీయ వ్యవహారాల విభాగం డైరెక్టర్ కె.పి.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడి తీరుపై ఆగ్రహం

అడివివరం, న్యూస్‌టుడే: అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నలుగురు విద్యార్థినుల పట్ల ప్రవర్తించిన తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కొందరు ఆయనను దేహశుద్ధి చేశారని ప్రచారం జరగడంతో పోలీసులు పాఠశాల సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు తెలిపిన ప్రకారం.. పాఠశాలలో నలుగురు ఎనిమిదో తరగతి విద్యార్థినులు డిసెంబరు 30వ తేదీన ఇంటర్వెల్ సమయంలో మరుగుదొడ్లకు వెళ్లారు. తర్వాత ఆలస్యంగా వచ్చిన వారిని ప్రధానోపాధ్యాయుడు వారి మనసు గాయపడే విధంగా మాట్లాడడంతో కన్నీళ్ల పర్యంతమయ్యారు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆది, సోమవారాలు పాఠశాలకు సెలవు కావడంతో మంగళవారం బంధువులు పాఠశాలకు వచ్చి ప్రధానోపాధ్యాయుడిని ప్రశ్నించి దేహశుద్ధి చేసినట్లు స్థానికంగా ప్రచారం జరిగింది. దానిపై గోపాలపట్నం సీఐ వైకుంఠరావు, ఎస్ఐ తమ్మినాయుడు విచారించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాల నుంచి బయటకు వెళ్లి ఆలస్యంగా వచ్చిన ప్రతి విద్యార్థిని తాను ప్రశ్నిస్తానన్నారు. ఆ విధంగానే వీరిని మందలించానే తప్ప అసభ్యంగా మాట్లాడలేదన్నారు. తనను ఎవరూ కొట్టలేదన్నారు. సీఐ మాట్లాడుతూ దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు వి.వరహానరసింహం, ఉపాధ్యక్షురాలు దమయంతి, సభ్యురాలు కనకరత్నం వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నేటి నుంచి సౌత్‌జోన్ క్రికెట్ టోర్నీ

దాకమర్రి(గ్రామీణభీమిలి),న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ టోర్నీ బుధవారం ప్రారంభం కానుంది. రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉదయం 9గంటలకు టోర్నీని ప్రారంభించనున్నారు. ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు, జేఎన్‌టీయూకే వీసీ కుమార్, తదితరులు రానున్నారు.

ఎస్టీల్లో చేర్చాలని మత్స్యకారుల వినతి

చేపలుప్పాడ(గ్రామీణభీమిలి),న్యూస్‌టుడే: తమ సామాజిక వర్గాన్ని ఎస్టీల్లో చేర్చాలని చేపలుప్పాడ పంచాయతీలో మంగళవారం జరిగిన జన్మభూమిలో స్థానిక మత్స్యకారులు తహసీల్దారు గంగాధరరావుకి విన్నవించారు. చేపలదిబ్బడిపాలెం శ్రీరామయువజన సేవాసంఘం అధ్యక్షులు, భాజపా నగర యువ మోర్చా ఉపాధ్యక్షులు దోని నాగరాజు, ఇతర నాయకులు ఎర్రయ్య, రవి, తదితరులు కోరారు.

సప్తరుషీశ్వరాలయం దేవాదాయశాఖ స్వాధీనం

రూ.3.20 ఎకరాల భూముల్లో హెచ్చరిక బోర్డులు

రుషికొండ(సాగర్‌నగర్), న్యూస్‌టుడే: రుషికొండ బీచ్ పరిసరాల్లో ఉన్న సప్తరుషీశ్వరాలయాన్ని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయశాఖ మంగళవారం స్వాధీనం చేసుకొంది. నగరంలోని పూర్ణామార్కెట్ ప్రాంతంలో ఉన్న దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ కార్యనిర్వహణాధికారి పీవీఎవీఎస్. భానురాజా, అసిస్టెంట్ కమిషనర్ ఎన్.సుజాత పర్యవేక్షణలో అధికారులు ఈ చర్య చేపట్టారు. ఇక్కడ 62బై1, 62బై2 సర్వే సంఖ్యలలోని సంబంధిత ఆలయం, పరిసరాల్లోని ఖాళీ భూములు మొత్తం దాదాపు 3.20 ఎకరాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్నామని ఈవో పేర్కొన్నారు. చాలా కాలంగా పలువురు ప్రయివేటు వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్వర్తిస్తున్న ఆలయ నిర్వహణ తదితర కార్యకలాపాలు ఇక నుంచి దేవాదాయశాఖ ఆధీనంలో కొనసాగుతాయన్నారు. దీనిని అతిక్రమించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే దేవాదాయశాఖ నిబంధనల ప్రకారం చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత సూపరింటెండెంట్ పి.రామకృష్ణ పరమహంస, ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీధర్‌తో పాటు ఆరిలోవ పోలీసు స్టేషన్ హెచ్‌సీ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ భూముల్లో దేవాదాయశాఖ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

దక్షిణ మండల మహిళా టెన్నిస్ పోటీలు ప్రారంభం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీలో దక్షిణ మండల మహిళా టెన్నిస్ పోటీలను మంగళవారం తూర్పుకోస్తా డివిజనల్ రైల్వే మేనేజర్ ముకుల్‌శరణ్ మాథుర్ ప్రారంభించారు. ఆయన క్రీడాకారిణులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. ఏఐయూ పర్యవేక్షణలో ఈ పోటీలు జరుగుతున్నాయని వీసీ ఎం.ఎస్.ప్రసాదరావు, ప్రొ-వీసీ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ఎం.పోతరాజు పేర్కొన్నారు. ఉభయ తెలుగురాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన 39 వర్సిటీల జట్లు ఈ పోటీలకు హాజరయ్యాయన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చేవారిని ఎంపిక చేసి ఈనెల 4వతేదీ నుంచి జరిగే అఖిలభారతస్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తామని గీతం క్రీడా విభాగం కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.

తొలిరోజు పోటీల వివరాలు

తొలిరోజు జరిగిన పోటీల్లో మణిపాల్ విశ్వవిద్యాలయంపై ఎమ్‌జీ వర్సిటీ... కేఎల్‌యూపై జేఎన్‌టీయూ(కాకినాడ), అన్నామలై యూనివర్సిటీపై రాయలసీమ జట్టు, భారతీదాసన్ వర్సిటీ జట్టుపై కాలికట్ యూనివర్సిటీ జట్లు విజయం సాధించాయని రామకృష్ణారావు పేర్కొన్నారు. మొదటిరోజు పోటీల్లో 15 జట్లు రానందున ప్రత్యర్థి జట్లకు నాకోవర్ విజేతలుగా ప్రకటించామన్నారు. దాదాపు 70 మంది టెన్నిస్ క్రీడాకారిణులు పాల్గొన్నారు.



క్రీడాకారిణులను పరిచయం చేసుకుంటున్న ముకుల్ శరణ్‌మాథుర్

పబ్లిక్ నోటీసు

మా క్లయింట్లయిన విశాఖపట్నం జిల్లా ఆనందపురం మం॥ పెద్దిపాలెం గ్రా॥ శివారు మచ్చవానిపాలెం గ్రా॥ కా॥ మీసాల లేటు నారాయణప్పడు కు॥ (1) అప్పలరాజు (2) రామారావు, మీసాల లేటు రామయ్య కు॥ (3) చినసూకాలు (4) తాతారావు, మీసాల లేటు రమణ కు॥ (5) సాయి (6) సంతు మై॥ సంరక్షణ తల్లి లక్ష్మి, మీసాల లేటు తాత కు॥ (7) అప్పలనాయుడు (8) రమణ, మీసాల లేటు తాత కు॥ (9) ఆదినారాయణ మీసాల లేటు పెదనూకాలు కు॥ (10) సన్యాసప్పడు (11) శ్రీను (12) అప్పలనాయుడు మీసాల లేటు చినఅప్పలస్వామి కు॥ (13) అప్పలరాజు, మీసాల లేటు అప్పలనారాయణ కు॥ (14) చినముసలినాయుడు (15) నాగరాజు గార్లు మాకిచ్చిన భోగట్టాపై ఈ దిగువ ప్రకారము, పబ్లిక్ నోటీసు జారీచేయడమైనది.

ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని మా క్లయింట్లు మరియు మీసాల లేటు పెదఅప్పలస్వామి కు॥ (1) సత్యం (2) ముసలినాయుడు సమిష్టి హక్కుదారులయి ఉన్నప్పటికి, మీసాల పెదఅప్పలస్వామి కు॥ ముసలినాయుడు ఆనందపురం తహసిల్‌దారు గారిని తప్పుడు పత్రాలతో తప్పుద్రోవపట్టించి అతని పేరున అడంగళ్ పహాణి పత్రములను సంపాదించి, పై ఆస్థిని తన స్వంతఆస్థిగా చెప్పుకుంటూ ఇతరులకు అమ్ముటకు ప్రయత్నిస్తున్నట్లు మా క్లయింటులకు తెలియవచ్చింది. కావున ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూలు ఆస్థి మా క్లయింట్లకు సదరు ముసలినాయుడులకు సమిష్టి ఆస్థిఅని, సదరు ఆస్థిని సమిష్టిగానే తప్ప ఏఒక్కరూ విడిగా అమ్మలేరని ఒకవేళ ఆ విధంగా అమ్మిన, కొన్నవారు పూర్తిగా నష్టపోవుదురని తెలియజేయడమైనది. అంతేకాకుండా షెడ్యూలు ఆస్థికి సంబంధించి మీసాల ముసలినాయుడు పేరున జారీచేసిన అడంగళ్ పహాణిని రద్దుచేయవలసినదిగా ఆనందపురం తహసిల్‌దారు గారికి సరియగు ఆధారాలతో అర్జీ సమర్పించడమైనదని తెలియజేస్తున్నాము. దిగువ ఆస్థి విషయంలో మా క్లయింట్ల అనుమతి లేకుండా ఎట్టి వ్యవహారములు జరిపించినా మీరే నష్టపోవుదురని తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్థి వివరం

విశాఖపట్నం జిల్లా ఆనందపురం మ॥ మచ్చవానిపాలెం గ్రామంలో ఉండుకొనియున్న వ్యవసాయ మెట్టుభూమి.
Item No.1 (ఒకటవ ప్రతి), S.No. 13/14 విస్తీర్ణం 0.08 శెంట్లు, **హద్దులు: తూర్పు:** రోడ్డు, **ద॥** పారిక పైడినాయుడు భూమి, **ఉ:** డిటో, **ప:** పారిక ఆదినారాయణ భూమి
Item No.2 (రెండవ ప్రతి), S.No. 13/18 విస్తీర్ణం: 10 శెంట్లు, **హద్దులు: తూర్పు:** పారిక పాపయ్య భూమి, **ద:** పారిక రామయ్య భూమి, **ఉ:** పారిక నారాయణప్పడు భూమి, **ప:** పారిక రామయ్య భూమి

భీమునిపట్నం
తేది. 02-01-2018

P. SUNDER SINGH, K. VASANTHA, Advocates
Bheemunipatnam. Ph: 9949089088.

భీమిలి

నాయీబ్రాహ్మణ సంఘం ఎన్నిక

తగరపువలస, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సేవాసంఘం తగరపువలస శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక సత్యనారాయణకొండపైనున్న గీతామందిరం వద్ద జరిగింది. గౌరవాధ్యక్షులుగా చిప్పాడ సూర్యనారాయణ, అధ్యక్షులుగా చిప్పాడ శంకరరావు, ఉపాధ్యక్షులుగా సిలారపు పైడిరాజు, ప్రధానకార్యదర్శిగా అలుగోలు సూర్యప్రకాశరావు, సహాయ కార్యదర్శిగా పట్నాల హేమకిశోర్, కోశాధికారిగా చిప్పాడ వెంకటఅప్పలరాజు, మరోపది మందిని కార్యవర్గ, సలహాసంఘం సభ్యులుగా ఎంపికయ్యారు.

నేడు తగరపువలసలో జన్మభూమి

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలసలో వివిధ వార్డుల్లో సోమవారం జన్మభూమి నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనరు సన్యాసినాయుడు తెలిపారు. ఒకటోవార్డు బంగ్లామెట్ట, 13వ వార్డు చిల్లపేటలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, రెండోవార్డు కొండపేట, 14వవార్డు రాయిపాలెంలలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకూ ఈ సభలు జరుగుతాయన్నారు.

ప్రత్యేక యాప్‌పై అవగాహన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా తెదేపా ప్రవేశపెట్టిన కైజాలా యాప్‌పై జీవీఎంసీ ఆరోవార్డు తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్. గోపి, బి.దొరబాబు ఆధ్వర్యంలో మంగళవారం సాగర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో అవగాహన శిబిరం నిర్వహించారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. గుడ్ల లక్ష్మణరెడ్డి, ఒమ్మి చంద్రరావు, బి. వెంకటేశ్వరరావు, ఎస్.మంగాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు. స్థానిక జీవీఎంసీ వార్డు కార్యాలయంలో ఈ నెలలో జరగనున్న జన్మభూమి మావూరు కార్యక్రమంపై కూడా నాయకులు చర్చించారు.



ప్రత్యేక యాప్‌లతో తెదేపా నాయకులు

దక్షిణ మండల క్రికెట్ పోటీలకు ఎంపిక

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దక్షిణాది రాష్ట్రాల్లోని వర్సిటీలకు బుధవారం నుంచి ఈనెల 12వ తేదీ వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ మండల అంతర్ వర్సిటీల క్రికెట్ పోటీల్లో పాల్గొనే గీతం జట్టు సభ్యులను ఎంపిక చేశామని క్రీడావిభాగం కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం తెలిపారు. కెప్టెన్‌గా జి. కృష్ణతో పాటు మరో 15మంది సభ్యులను ఎంపిక చేశామన్నారు. జట్టు మేనేజర్‌గా జి.శ్రీనివాస్ వ్యవహరించనున్నారని పేర్కొన్నారు.



ఎంపికైన జట్టు సభ్యులతో గీతం క్రీడా విభాగం కార్యదర్శి రామకృష్ణారావు

యువకుడి బలవన్మరణం

పద్మనాభం: మద్దికి చెందిన జలగడుగుల నరసింహులు (21) అనే యువకుడు మద్యానికి బానిసై మనస్థాపంతో ఉరేసుకొని మృతి చెందినట్లు సి.ఐ. వై.కె.కిశోర్ కుమార్ తెలిపారు. ఇతను ఇటుకల బట్టీల్లో కూలి చేస్తుండేవాడు. మద్యానికి బానిస కావడంతో గత నెల 30వ తేదీన తల్లి మందలించింది. మనస్థాపంతో గత నెల 31న సాయంత్రం ఆరు గంటల తరువాత ఇంటి నుంచి వెళ్లిపోయాడు. వచ్చేస్తాడని కుటుంబీకులు ఎదురుచూస్తుండగా.. ఈ విషయం తెలిసి బోరుమన్నారు. నరసింహులకు వరసకు చిన్నాన్న అయిన అప్పలరాజు మంగళవారం మామిడితోటలోకి వెళ్లగా చెట్టుకు ఉరేసుకుని నరసింహులు శవమై కనిపించాడు. మృతదేహాన్ని భీమునిపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సి.ఐ. పేర్కొన్నారు.

గాజువాక

చంద్రన్న బీమా సాయం అందజేత

గాజువాక : గాజువాక 50వ వార్డు గంగవరం మత్స్యకార గ్రామాల్లో ఇద్దరు బాధితులకు చంద్రన్న బీమా పథకం సాయం రూ.5 వేల చొప్పున మంగళవారం అందజేశారు. తెదేపా నగర కార్యదర్శి దొడ్డిరమణ, వార్డు అధ్యక్షుడు గంటా అబ్బాయి, మంజుల చేతుల మీదుగా నగదు అందజేశారు. జీవీఎంసీ 60వ వార్డు లోనూ చంద్రన్న బీమా పథకం కింద ఇద్దరు బాధితులకు ఆర్థిక సాయాన్ని వార్డు తెదేపా అధ్యక్ష కార్యదర్శులు చట్టి గోపి, కె.వి.ఎస్.శంకరరావులు అందజేశారు.

త్వరలోనే ఏపీఐఐసీ నిర్వాసితులకు స్థలాలు

59వవార్డు జన్మభూమిలో ఎమ్మెల్యే పల్లా

ఆటోనగర్, న్యూస్‌టుడే: అతి త్వరలోనే ఏపీఐఐసీ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. మంగళవారం తుంగ్లాం గ్రామ కూడలిలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అధికారి సకలరెడ్డి ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ సోమన్నారాయణ అధ్యక్షతన నిర్వహించిన 59వ వార్డు జన్మభూమి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతి వెలిగించి ప్రారంభించారు. రికార్డు చేసిన ముఖ్యమంత్రి జన్మభూమి సందేశాన్ని వినిపించి, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీఐఐసీ నిర్వాసితులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ఇళ్ల స్థలాల పంపిణీని త్వరలోనే నిర్వహిస్తామన్నారు. అతిత్వరలో అధికారులు ఇక్కడ గ్రామసభ ఏర్పాటు చేసి నిర్వాసితుల వివరాలు తీసుకుంటారన్నారు. భెల్ గేటు విషయం న్యాయస్థానం పరిధిలో ఉన్నందున సమస్య తాత్కాలిక పరిష్కారంగా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. తెదేపా కార్య నిర్వాహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ కుటుంబ, సమాజ వ్యవస్థలు, విద్యా రంగాల సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పౌర సరఫరాల అధికారి, రెవెన్యూ, గృహనిర్మాణ సంస్థ, సాంఘిక సంక్షేమ, ప్రజారోగ్య, శిశుసంక్షేమ, జీవీఎంసీ ఇంజినీరింగ్, పారిశుద్ధ్య, యూసీడీ విభాగాల అధికారులు తమతమ నివేదికలు అందించారు.

స్టాళ్లు... సేవలు : వార్డు పరిధిలో రేషనుకార్డులు, వితంతు, వృద్ధాప్య పింఛన్ల కోసం, పలువురు రజకులకు దోబీఖానా, చుక్కవానిపాలెం శ్మశానానికి స్థలం కేటాయించాలని పలువురు వినతులు అందించారు. ప్రభుత్వ గృహాల కోసం పెద్దసంఖ్యలో దరఖాస్తులు అందాయి. ప్రజారోగ్య విభాగం, అంగన్‌వాడీ నిర్వాహకులు, గృహనిర్మాణ సంస్థ, పౌరసరఫరాలు, పశుసంవర్ధక శాఖ, జీవీఎంసీ యూసీడీ విభాగాల ఆధ్వర్యంలో సాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించారు.




సభకు హాజరైన ప్రజలు, మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఉత్సాహంగా... 'జన్మభూమి' క్రీడలు

గాజువాక : 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం గాజువాక జోన్‌లోని అన్ని వార్డుల్లోనూ సాంస్కృతిక, క్రీడా సంబరాలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ జోన్-5లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఈ సంబరాల్లో పాల్గొన్నారు. 63వ వార్డు కణితి రోడ్డులో వార్డు తెదేపా అధ్యక్ష కార్యదర్శులు గోమాడ వాసు, ముర్తజ పర్యవేక్షణలో సామూహిక జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. చిన్నారులు, మహిళలతో తొక్కుడు బిళ్ల, బచ్చా ఆట, కోలాటం, కబడ్డీ వంటి క్రీడలను ఆడించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

నేడు 63, 64వ వార్డుల 'జన్మభూమి– మా ఊరు' : గాజువాక 63, 64వ వార్డులకు సంబంధించి 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభను బుధవారం గాజువాక హైస్కూలు ఆవరణలో ఏర్పాటు చేయనున్నట్లు జీవీఎంసీ అధికారులు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే గ్రామసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు.




63వ వార్డులో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న తెదేపా నాయకులు, తొక్కుడుబిళ్ల ఆడుతున్న మహిళలు

పాఠశాలకు మొక్కల వితరణ

అగనంపూడి : ఫార్మాసిటీ పునరావాస కాలనీలోని లేమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పచ్చదనాన్ని పెంపొందించడమే ధ్యేయంగా ఓ దాత ముందుకొచ్చారు. కూర్మన్నపాలెం ప్రాంతానికి చెందిన మొక్కల రాజు తన వంతుగా కొబ్బరి, వేప, దానిమ్మ, కాము వంటి రకరకాల 30 మొక్కలను ఉచితంగా అందజేశారు. ప్రధానోపాధ్యాయిని ఎం.ఎల్.ఎస్ కాంతం పాఠశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాజును ఆమె అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఇస్మాయిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ నూతన కమిటీ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : వాసవీ క్లబ్ వైజాగ్ స్టీల్ (పెదగంట్యాడ) నూతన కమిటీ ప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా కులుకూరి శ్రీనివాసరావు, ఆకుల పాపారావు, కోశాధికారిగా తమ్మన సూర్యారావు, వ్యవస్థాపక అధ్యక్షులుగా కట్టా సతీష్, ఎంఎన్ఎస్‌వీ రమణ నియమితులయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జాతీయ కమిటీ సభ్యులు ఏవీఎస్ఎన్ గుప్తా, కొల్లూరు కామరాజు, కులుకూరి మంగరాజు, కొల్లా అప్పలరాజు, మొగలపల్లి త్రిమూర్తులు తదితరులంతా నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు.

ప్రాంగణ ఎంపికలు విజయవంతం

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక శ్రీనగర్‌లోని టీఎస్సార్, టీబీకే కళాశాలలో మంగళవారం ప్రాంగణ ఎంపికలు విజయవంతంగా ముగిశాయి. మొత్తం 48 మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్.విష్ణుకుమార్ తెలిపారు. విజేతలను కళాశాల ఛైర్మన్ టి.బలరామకృష్ణ అభినందించారు.

అనాథలకు సాయం అందజేత

గాజువాక, న్యూస్‌టుడే : సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గాజువాక, షీలానగర్ ప్రాంతాల్లోని అనాథ బాలలకు ఉక్కు ఉద్యోగులు సాయం అందజేశారు. 54వ వార్డు తెదేపా ప్రచార కార్యదర్శి నల్లమోతు లోకేష్, గార్లపాటి శ్రీనివాసరావు, యడ్ల మధులత ఆధ్వర్యంలో నిత్యావసరాలు, మధ్యాహ్న భోజనం అందజేశారు.

జాతీయ స్థాయి పోటీలకు ఉక్కు మహిళలు

ఉక్కునగరం, న్యూస్‌టుడే: దిల్లీలో ఫిబ్రవరి 10 నుంచి 13వ తేదీ వరకూ జరగనున్న జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ఉక్కునగరానికి చెందిన మహిళలు ఎంపికయ్యారు. ఇటీవల నగరంలో జరిగిన 37వ అంతర జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న ఉక్కు నగరానికి చెందిన అయిదుగురు మహిళలు పతకాలు సాధించారు. వారిలో యు.అంజమ్మ 50+ విభాగంలో డిస్క్ త్రోలో బంగారు, షాట్‌పుట్‌లో రజతం, జావెలిన్ త్రోలో కాంస్యం సాధించారు. పద్మావతి 40+ విభాగంలో 400 హార్డిల్స్‌లో బంగారు, 400 మీటర్ల పరుగులో కాంస్యం, 400 రిలేలో రజతం చేజిక్కించుకున్నారు. సంధ్య 35+ విభాగంలో 100 మీటర్ల పరుగు, హైజంప్, 400 మీటర్ల పరుగు, రిలేలో కాంస్యాలు సాధించారు. కె.వరలక్ష్మి 35+ విభాగంలో 5 కిలోమీటర్ల నడకలో రజతం, 200 మీటర్ల పరుగులో కాంస్యం గెలుపొందారు. 35+ విభాగంలో ఎండీ షకీలా బేగం 80 మీటర్ల హార్డిల్స్‌లో బంగారు, లాంగ్ జంప్‌లో బంగారు, 100 మీటర్ల రన్‌లో కాంస్య పతకాలు సాధించారు. వారిని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అభినందించినట్లు తెలిపారు.



పతకాలు సాధించిన మహిళలను అభినందిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న భాజపా నాయకులు

జన్మభూమి కమిటీలో చోటివ్వాలి : భాజపా

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక నియోజకవర్గంలో వార్డుల వారీగా జన్మభూమి కమిటీలో భాజపా సభ్యులకు చోటు కల్పించాలని భాజపా నాయకులు మంగళవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు విన్నవించుకున్నారు. గాజువాక కార్యాలయంలో పట్టణ కన్వీనర్ గోలి శంకరరావు, ఇంద్రసేనారెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు ప్రేమకుమారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. నాయకులు కృష్ణంరాజు, బాటా శ్రీను, గూటూరు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

గాజువాక

ఇన్సెంటివ్‌ల కోసం ఆందోళన ఉద్ధృతం

ఉక్కునగరం: ఎస్ఎంఎస్ కార్మికులకు తగ్గించిన ఇన్సెంటివ్‌ను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఎంఎస్ విభాగం అధికారి కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ధర్నాలో సీఐటీయూ ఉప ప్రధాన కార్యదర్శి బి.అప్పారావు మాట్లాడుతూ ఎస్ఎంఎస్‌లో ప్రతి కార్మికుడు రూ.1500 నుంచి రూ.2500 వరకూ నష్టపోతున్నాడన్నారు. నష్టపోయిన ఇన్సెంటివ్‌ను తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ఉక్కు అభివృద్ధి నిర్దేశకులు ఉద్యోగులే

ఉక్కునగరం: విశాఖ ఉక్కు అభివృద్ధికి ఉద్యోగులే కీలకమని ఈడీ(వర్క్స్) ఒ.ఆర్.రమణి అన్నారు. ఆయన కార్యాలయంలో వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కేకును కోసి శుభాకాంక్షలు చెప్పారు. ఆయన మాట్లాడుతూ కర్మాగారం ప్రస్తుతం పుంజుకుందని, ఇదే ఒరవడి కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ నాయకులు వై.మస్తానప్ప, జి.వి.రమణారెడ్డి, కె.దాలినాయుడు, జి.రామునాయుడు పాల్గొన్నారు.

★ తెలుగునాడు స్టీల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈడీ(పీఅండ్ఐఆర్)ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘ ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు మాట్లాడుతూ ఉక్కు ఉత్పత్తి, ఉత్పాదకతల్లో పనిచేస్తోన్న కార్మికులకు మెరుగైన ఇన్సెంటివ్ స్కీమ్ ఏర్పాటు చేయాలని, కర్మాగారంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి ప్రమాదాలు నివారించాలని కోరారు. కార్యక్రమంలో నమ్మి సింహాద్రి, వర్రె అప్పారావు, వియ్యపు అప్పలనాయుడు, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాగేశ్వరరావు

క్రికెట్ పోటీలు ప్రారంభం

అగనంపూడి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించనున్న క్రికెట్ పోటీలను మంగళవారం 56వ వార్డు తెదేపా నాయకుడు బలిరెడ్డి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఎవర్ గ్రీన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగనంపూడిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ద్వారా క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తానని క్రీడాకారులకు ఆయన హామీ ఇచ్చారు. స్థానిక ఉక్కు సీడబ్ల్యూసీ అధ్యక్షుడు దువ్వాడ రామప్రసాద్, యూత్ ప్రతినిధులు భాస్కర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావంతో గడపాలి

ఉక్కునగరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో ప్రజలంతా భక్తి భావంతో గడపాలని ప్రధానంగా శ్రీ శిర్డీసాయిబాబా శతాబ్ది ఉత్సవాల్లో విరివిగా పాల్గొనాలని శ్రీ శిర్డీసాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు వి.వి.పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఉక్కునగరంలోని సద్గురు పాదుకా క్షేత్రంలో మంగళవారం శ్రీ శిర్డీసాయిబాబా శతాబ్ది ఉత్సవాల ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీభరద్వాజ పబ్లికేషన్స్ అధినేత్రి వి.ఎస్.లక్ష్మి, వి.సాయి శిరీష, పి.సాయి ప్రత్యూష, కృష్ణవేణి, ఉమా సుశీల, రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్తు బీసీ ఉద్యోగుల నూతన కార్యవర్గం

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఏపీ విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కొత్త కార్యవర్గాన్ని గౌరవాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా వీరభద్రయ్య (ఏడీఈ -ట్రాన్స్‌కో, కడప), కార్యదర్శిగా జెడ్.వి.గణేశ్వరరావు (ఏడీఈ - జెన్‌కో, విజయవాడ), ట్రాన్స్‌కో విభాగం అధ్యక్షులుగా గంగ రాంబాబు, (ఏడీఈ -ట్రాన్స్‌కో, విశాఖపట్నం), కార్యదర్శిగా సుబ్బారావు (ఏడీఈ -ట్రాన్స్‌కో, విజయవాడ)లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ సమావేశంలో సభ్యులు నిర్ణయం తీసుకున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఈనెల 8న విజయవాడలో 2018 దైనందినిని ఆవిష్కరిస్తామని ట్రాన్స్‌కో విభాగం అధ్యక్షులు రాంబాబు తెలిపారు.

ఉక్కుకు పన్నును రద్దు చేయాలి

పెదగంట్యాడ: విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రెండేళ్ల పాటు ఎలాంటి పన్నులు వేయకూడదని తెదేపా అర్బన్ జిల్లా మాజీ కార్యదర్శి పాండ్రంకి జయరాజు కోరారు. పెదగంట్యాడ యూనియన్ కార్యాలయం వద్ద ఉక్కు శ్రామిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆయన సంఘం జేబు క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొడ్డు పైడిరాజు, రామ్మోహన్‌కుమార్, యలమంచిలి అప్పలరాజు, మహాలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: అగనంపూడిలోని జగన్నాథస్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకొని తెల్లవారుజామున స్వామి వారిని మంగళవాయిద్యాలతో మేల్కొలిపారు. 108 మట్టి కలసాలతో స్వామివారికి దర్పణ స్నానం చేయించారు. ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జి.వెంకటరావు మొదటగా స్వామి వారిని దర్శించుకున్నారు. పూజల్లో ఆలయ కార్యనిర్వహణాధికారిణి రమాబాయి, ప్రధాన అర్చకులు గురు సంతోష్‌కుమార్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భెల్ ఉద్యోగులకు కొత్త ఏడాది కానుకలు

బీహెచ్‌పీవీ (అక్కిరెడ్డిపాలెం), న్యూస్‌టుడే: కొత్త ఏడాదిని పురస్కరించుకొని భెల్ ఉద్యోగులకు ఆ సంస్థ మంగళవారం కానుకలు ఇచ్చింది. సుమారు రూ.5 వేల విలువ చేసే వీఐపీ ట్రావెల్ బ్యాగులను ఉద్యోగులందరికీ బహుమతిగా ఇచ్చింది. భెల్ అధికారిణి సుజన చేతుల మీదుగా బ్యాగులను ఉద్యోగులకు పంపిణీ చేశారు. భెల్ గుర్తింపు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, వి.బాబూరావు, పీవీఎన్ రాజు, తోట ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులకు బ్యాగులు అందజేస్తున్న సుజన

రక్తదానంతో ప్రాణాలు నిలపండి

కూర్మన్నపాలెం: రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తం అందించేందుకు యువత ముందుకు రావాలని మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు కోరారు. మంగళవారం భారత్ ఐటీఐలో భారతీయ విజ్ఞాన మందిరం సొసైటీ వ్యవస్థాపకులు కె.రాఘవరావు జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ యువకులకు రక్త పరీక్షలు చేయడంతో పాటు రక్తం సేకరించింది. అనంతరం స్వచ్ఛభారత్ నిర్వహించి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఐటీఐల ఆర్డీడీ రమణ, ఏడీ కన్నారావు, విశ్రాంత జేడీ కృష్ణారావు, సొసైటీ ఛైర్మన్ సుబ్రహ్మణ్యం, వివిధ ప్రభుత్వ, ప్రయివేటు ఐటీఐల ప్రతినిధులు పాల్గొన్నారు.



రక్తదానం శిబిరంలో మాజీ కార్పొరేటర్ లేళ్ల, ఐటీఐ ఆర్డీడీ రమణ

విశాఖ తూర్పు

నేడు విద్యుత్ ఉండనిప్రాంతాలు

ఎం.వి.పి.కాలనీ: ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్. జోన్-1 డివిజన్ పరిధిలో రేసపువాని పాలెం ఫీడర్ మరమ్మతుల నిమిత్తం బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ జనార్దనరావు తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు న్యూరేసపువానిపాలెం, పాత రేసపువానిపాలెం, సర్వభారతి ఇండోర్ స్టేడియం ఏరియా, రామాటాకీస్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

వీసీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఏయూ ప్రాంగణం: ఏయూ ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావుకు దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.కేశవరావు మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ఏయూ వ్యాయామ క్రీడా విభాగ సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, రఘు విద్యా సంస్థల ఛైర్మన్ కె.రఘు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఖైదీలకు శిక్షణ..ఉపాధి కల్పన

హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

ఆరిలోవ, న్యూస్‌టుడే

కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు వృత్తి విద్యలో శిక్షణ ఇవ్వడానికి కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నైపుణ్యాభివృద్ధి సంస్థ ముందుకు వచ్చింది. ప్రస్తుతం ముడసర్లోవ కేంద్రంగా వందలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పిస్తున్న ఈ సంస్థ తాజాగా కేంద్ర కారాగారంతో ఎం.ఒ.యు. కుదుర్చుకుంది. ఈ మేరకు వృత్తి ఆధారిత శిక్షణలు ఇవ్వడమే కాకుండా విడుదలైన తర్వాత వారికి ఉపాధి కల్పించే బాధ్యత కూడా తీసుకుంటుంది. శిక్షణకు అవసరమయ్యే యంత్రాలను, పనిముట్లను కూడా సమకూరుస్తుంది. జనవరి 7న కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ శిక్షణ ప్రారంభించే అవకాశం ఉంది. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.



కేంద్ర కారాగారం

రూ. 50 లక్షలతో ఏర్పాట్లు

కారాగారంలో శిక్షణ కోసం వివిధ పనిముట్లు, యంత్రాలను ఏర్పాటు చేయడానికి హెచ్‌పీసీఎల్ సుమారు రూ.50 లక్షలు వెచ్చించనుంది. ఇతరత్రా మరో రూ.15 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుందని నైపుణ్యాభివృద్ధి సంస్థ ఇన్‌ఛార్జి సి.ఎస్.దాస్ తెలిపారు. శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థిపై కనీసం రూ.10వేలు వరకూ ఖర్చు అవుతుందన్నారు. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఇప్పటికే ఈ కోర్సుల్లో రెండు బ్యాచ్‌లకు శిక్షణ పూర్తి చేశామన్నారు. శిక్షణ కాలంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ నియమాలను అనుసరించి, ప్రత్యేక ఏకరూప దుస్తులు అందజేస్తామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఖైదీలు విడుదల అయిన తర్వాత పెట్రోలియం సంస్థల్లో, లేదా ఇతర సంస్థల్లో ఉపాధి కల్పించే బాధ్యతను తీసుకుంటామని చెప్పారు.



శిక్షణ పొందుతున్న అభ్యర్థులు(పాత చిత్రం)

ఇవీ ప్రస్తుత కోర్సులు

కేంద్ర కారాగారంలోని ఖైదీలు పలు కోర్సుల్లో శిక్షణ తీసుకుని, అక్కడే పనిచేస్తున్నా వారికి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వరు. అయితే హెచ్.పి.సి.ఎల్. నైపుణ్యాభివృద్ధి సంస్థ శిక్షణతో పాటు తగిన ధ్రువపత్రాన్ని కూడా ఇస్తుంది. రెండు నెలల కాలపరిమితి గల ప్లంబింగ్, మూడు నెలల వ్యవధి గల వెల్డింగ్ కోర్సుల్లో మొదటి విడతగా రెండు కోర్సులకు కలిపి 60 మందిని శిక్షణకు ఎంపిక చేశారు. ఆధార్ ఉన్నవారినే శిక్షణకు తీసుకుంటామని సంస్థ స్పష్టం చేసింది. ఉదయం 8.30 నుంచి సాయంత్రం 4.30 వరకూ శిక్షణ కొనసాగుతుంది.

అర్హులకు మార్చి నుంచి పింఛన్లు

జన్మభూమిలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఇసుకతోట(ఎం.వి.పి.కాలనీ), న్యూస్‌టుడే: అర్హులైన వారందరికి ప్రభుత్వం సామాజిక పింఛన్లను మార్చి నుంచి అందిస్తుందని, ఇందుకు సంబంధించి ప్రస్తుతం జన్మభూమిలో వార్డుల వారీగా ప్రొసీడింగ్స్ అందజేస్తున్నామని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. మంగళవారం ఉదయం హెచ్.బి.కాలనీలో జన్మభూమి మా వూరు కార్యక్రమంలో ఆయన పాల్గొని ముందుగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 64 మందికి కొత్త రేషన్‌కార్డులు, 74 మందికి సామాజిక పింఛన్ల ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. సంక్రాంతి సందర్భంగా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు అందజేశారు. 27 మందికి స్వచ్ఛభారత్‌లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరుచేశారు. కార్యక్రమంలో భాగంగా 30 మంది కొత్త రేషన్‌కార్డుల కోసం, 25 మంది పింఛన్ల కోసం, కొంతమంది మహిళా సంఘాల ప్రతినిధులు రివాల్వింగ్ ఫండ్ రాలేదని అర్జీలు చేసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా ప్రధాన కార్యదర్శి సి.వి.పట్టాభిరామ్, మాజీ డిప్యూటీ మేయరు మళ్ల అప్పలరాజు, తెదేపా నాయకులు బుగత సత్యనారాయణ, ధనరెడ్డి, ఎన్.సత్తిబాబు, జెడ్పీ నల్లనయ్య, ఈ.ఈ. వెంకటి, ఎ.ఈ. వీరరాఘవులు, ఎ.ఎం.హెచ్.ఒ. డాక్టర్ లక్ష్మీతులసి, ఎ.ఎస్.ఒ. ప్రసాద్, ఆర్.ఐ.లు జగదీష్, అనీల్, యూసీడీ ఎ.పి.డి. మస్తాన్‌బీబీ, ఇతర విభాగాల సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



పింఛన్ల ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

దుర్గాబజార్ (ఆరిలోవ), న్యూస్‌టుడే: జన్మభూమి -మా ఊరు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఒకటి, రెండు వార్డుల్లో సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం, క్రీడలను నిర్వహించారు. ఒకటో వార్డు పరిధిలోని ఆరిలోవ కాలనీ సాయి కల్యాణ మండపం వద్ద మంగళవారం మహిళలకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. తెదేపా నాయకులు ధర్మారావు, యల్లమిల్లి సురేష్, మజ్జి రమణి తదితరులు పాల్గొన్నారు. బుధవారం ఇక్కడ జన్మభూమి సభ నిర్వహించనున్నారు. రెండో వార్డు పరిధిలో సంక్షేమం, సంతృప్తి అనే కార్యక్రమంపై చర్చా కార్యక్రమాన్ని జన్మభూమి కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.



సభలో పాల్గొన్న ఏడవవార్డు ప్రజలు

ఇండోర్ స్టేడియం పనులు ప్రారంభం

ఆరిలోవ, న్యూస్‌టుడే: స్పోర్ట్స్ అథారిటీ రూ. 2 కోట్లు నిధులు మంజూరు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేయడంతో ముడసర్లోవ సమీపంలోని హెల్త్ సిటీ భూముల్లో ఇండోర్ స్టేడియం నిర్మించడానికి జి.వి.ఎం.సి. ప్రాథమిక పనులు ప్రారంభించింది. ముందుగా పొదలతో ఉన్న ప్రాంతాన్ని చదును చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ భూములు ఎ.పి.ఐ.ఐ.సి. ఆధ్వర్యంలో ఉన్నప్పటికీ, స్టేడియం నిర్మాణం జి.వి.ఎం.సి. నిర్మించనుంది. దీని కోసం రెండెకరాలు కేటాయించారు.



హెల్త్‌సిటీ ఆవరణలో నేలను పొక్లెయిన్‌తో చదును చేస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై అతి వేగంగా వస్తూ, కారును ఢీకొనడంతో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. ఒకటో వార్డు పరిధిలోని దీనదయాళపురం కూడలి వద్ద మంగళవారం ముడసర్లోవ వైపు నుంచి సర్వీసు రోడ్డులో వస్తున్న కారును, ప్రధాన రహదారిలో ప్రయాణిస్తూ ఆరిలోవ వైపు మలుపు తిరుగుతున్న ద్విచక్ర వాహనదారుడు ఢీకొన్నాడు. ద్విచక్రవాహనం వేగానికి కారు ముందు భాగం దెబ్బతింది. ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న దుర్గాబజారుకు చెందిన ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. ఆరిలోవ ఎస్.ఐ. అప్పారావు సంఘటన స్థలానికి వచ్చి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.



దెబ్బతిన్న కారు ముందుభాగం

నేటితో ముగియనున్న డ్వాక్రా బజార్

ఏయూ ప్రాంగణం: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిసెంబరు 22 నుంచి నిర్వహిస్తున్న డ్వాక్రా బజారు బుధవారంతో ముగియనుంది. ఇందులో భాగంగా ప్రతి రోజూ వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం సాయంత్రం వినోద కార్యక్రమాలతోపాటు, నృత్య ప్రదర్శనలు కూడా జరిగాయి.





ఆకట్టుకున్న వినోదాత్మక కార్యక్రమం... నృత్య ప్రదర్శన

కృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థుల ర్యాలీ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం ఐదోవిడత చేపట్టిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం డాక్టర్ వి.ఎస్.కృష్ణప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.చంద్రశేఖర్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కళాశాల నుంచి హెచ్.బి.కాలనీ వరకు ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి.ఉమామహేశ్వరరావు, సి.హెచ్.విష్ణుమూర్తి, డాక్టర్ డి.నారాయణరావు విద్యార్థులు పాల్గొన్నారు.

క్షయరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: క్షయరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని ప్రభుత్వ టి.బి.ఆసుపత్రికి చెందిన వైద్యనిపుణులు డాక్టర్ సురేష్‌కుమార్, డాక్టర్ శైలజ కోరారు. బుధవారం ఉదయం ఎ.ఎస్.రాజా మహిళా జూనియర్ కళాశాలలో జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం-పౌష్టికాహారం అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఆహార విభాగ పరిశోధకులు ఎ.ప్రవీణ, కళాశాల ప్రిన్సిపల్ జి.వి.నారాయణరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: వైజాగ్‌ప్లస్ పేరిట అఖిలభారత స్థాయి డ్యాన్స్ కాంటెస్టు పోటీలను ఈనెల 19వ తేదీన కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించనున్నారు. వీటికి సంబంధించిన గోడపత్రికను మంత్రి గంటా శ్రీనివాసరావు నివాసంలో ఆవిష్కరించారు. స్టేజ్‌వీఆర్ట్స్, వీరమామ వీటీం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సుదర్శన్ తెలిపారు. ఈ పోటీల్లో ఫైనల్‌లో విజేతకు రూ.50 వేలు అందజేయనున్నట్లు తెలిపారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా తదితరులు

విశాఖ తూర్పు

డాక్టర్ విన్యకు బంగారుపతకం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్యకళాశాలలో ఎనస్తీషియా విభాగంలో ఎండీ కోర్సులో అత్యధిక మార్కులు సాధించిన డాక్టర్ జి.విన్యకు డాక్టర్ దేశెట్టి పార్వతి, గోపాలరావు స్మారక బంగారు పతకం దక్కింది. మంగళవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విన్యకు బంగారుపతకం, ప్రశంసాపత్రాన్ని కేజీహెచ్ విశ్రాంత పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ డి.పున్నకుమారి, ప్రిన్సిపల్ డాక్టర్ పి.వి.సుధాకర్‌లు అందించారు.

కరపత్రాల పంపిణీ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజామద్దతు కోరుతూ సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఆరోవార్డు పరిధిలోని విశాలాక్షినగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజా మద్దతు కోరారు. ఈ సదర్భంగా సీఐటీయూ ఆరిలోవ జోన్ అధ్యక్షుడు ఐసీ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు మాట్లాడారు. మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఐద్వా నాయకులు పి. శంకర్, వి.ఎన్.కుమార్, రంగమ్మ, సూర్యమణి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీపీఎం, సీటూ నాయకులు

అంగన్వాడీ పిల్లలకు నాసిరకం పప్పు పంపిణీ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఆరేళ్ళలోపు చిన్నారుల్లో పౌష్టికాహార లోపం లేకుండా చేయాలనే మంచి ఉద్దేశంతో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలు ఆ దిశగా వెళ్ళటం లేదు. చిన్నారులే కదా ప్రశ్నించరులే అనుకుంటున్నారో.. లేక అంగన్వాడీ కేంద్రాలే కదా అనే చిన్నచూపో తెలియటం లేదు గానీ నిలువెల్లా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. మూడో వార్డు పరిధిలోని ఎస్.ఐ.జి నగర్ నాగేశ్వర రావు పేట అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు అందించిన పప్పు పురుగులు పట్టేసి, తెల్లగా పాలిపోయినట్లు ఉంది. నాణ్యతా రాహిత్యంగా ఉన్నా దానినే వండి పిల్లలకు అందించారు. ప్రతీరోజు ఇదే పరిస్థితి ఉండడంతో పిల్లల్ని అంగన్వాడీ కేంద్రానికి పంపించేందుకు తల్లిదండ్రులు జంకుతున్నారు. చాలా కేంద్రాలలో ఇద్దరు ముగ్గురికి మించి విద్యార్థులు ఉండడం లేదంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇదే విషయమై ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ అధికారిణి ఉషారాణి వివరణ కోరగా చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కేంద్రంలో ఎందుకు ఇలా జరిగిందో వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. మిగిలిన కేంద్రాల్లో కూడా పరిశీలించి ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని అన్నారు.



పురుగులు పట్టేసిన నాణ్యత లేని పప్పు

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చోరీ కేసులో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేశారు. సుమారు రెండు తులాల పావు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి మూడో పట్టణ నేర విభాగ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కె.కోటపాడు మండలానికి చెందిన పల్లా పాలవెల్లి గతనెల 25న చినవాల్తేరు ఓ ఇంటికి దాహం వేస్తోందంటూ మంచినీటి కోసం వెళ్లాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై దౌర్జన్యం చేసి ఆమె మెడలోని నల్లపూసలు, పుస్తెల్ని తెంపుకొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్.ఐ ఎ.హరికృష్ణ కేసు నమోదు చేసి వేలి ముద్రలు సేకరించారు. మంగళవారం ఆశీల్‌మెట్ట వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించడంతో అసలు విషయం బయటపడింది. చోరీచేసిన బంగారాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడ్ని అరెస్టు చేశారు.

★ **ఆన్‌లైన్ ద్వారా సెల్ నెంబర్లు సేకరించి..** : పాలవెల్లి ఆన్‌లైన్ ద్వారా సెల్ నెంబర్లు సేకరిస్తాడు. ఫోన్ చేసి ఫైనాన్సు ఇస్తానని పరిచయమవుతాడు.. పరిచయం పెంచుకున్న తరువాత ఇంటికి వెళ్లి చోరీలకు పాల్పడుతుంటాడని పోలీసులు తెలిపారు. ఒంటరిగా ఉన్న మహిళల్ని టార్గెట్ చేస్తాడని, ఈ సమయంలో అవసరమైతే దాడిచేసి చోరీలకు పాల్పడతాడని పేర్కొన్నారు.

దివ్యాంగుల సృజన

ఆకర్షణీయంగా గృహోపకరణ వస్తువుల తయారీ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మానసిక దివ్యాంగులు తయారుచేసిన వివిధ కళాఖండాలు అబ్బురపరిచాయి. వారి సృజనాత్మకు అద్దం పట్టాయి. వ్యర్థాలతో తయారు చేసిన వివిధ వస్తువులు చూడముచ్చటగా ఉన్నాయి. హిడెన్ స్ప్రౌట్ మానసిక వికలాంగ సంస్థలో వివిధ అంశాలపై శిక్షణ పొందుతున్న మానసిక వికలాంగులు కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేక తరహాలో వేడుకలు నిర్వహించారు. వ్యర్థాలుగా పక్కన పడేసిన వస్తువులను సేకరించి వాటికి ఒక రూపం కల్పించారు. ప్రధానంగా పూల బొకేలు, కంఠాభరణాలు, గృహాలంకరణ వస్తువులు తయారుచేశారు. గత నెల రోజులుగా సుమారు 50 మంది బాలలు వీటిని తయారు చేయడంలో నిమగ్నమయ్యారు. పూల బొకేలు తయారు చేయడానికి ప్రధానంగా చిత్తు కాగితాల్ని ఉపయోగించారు. సిల్క్ దారం, రాళ్లను ఉపయోగించి కంఠాభరణాలు తయారు చేశారు. చెవి పోగులు, వడ్డాణాలు, గాజులు ఎంతో సున్నితంగా తయారు చేశారు. క్లాత్, బైండింగ్ వైర్‌తో ఫ్లవర్‌వాజ్‌లు ఆకర్షణీయంగా తయారు చేశారు. మరిన్ని వస్తువులు తయారు చేయడానికి కృషిచేస్తున్నారని సంస్థ నిర్వాహకుడు కండిపిల్లి శ్రీనివాసరావు తెలిపారు.



ఆకట్టుకునేలా వ్యర్థాలతో తయారు చేసిన ఫ్లవర్‌వాజ్‌లు



గాజులు



చెవి పోగులు

జీవీఎంసీ ఉద్యోగులకు బయోమెట్రిక్ తప్పనిసరి

కార్పొరేషన్: జీవీఎంసీ ఉద్యోగులు తప్పనిసరిగా బయోమెట్రిక్ వినియోగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రతి ఉద్యోగి ఉదయం 10.30 గంటల కల్లా బయోమెట్రిక్ వేయాలని, లేకుంటే గైర్హాజరైనట్లు నమోదవుతుందని ఉత్తర్వుల్లో స్పష్టంచేసింది. ఇప్పటికే జీవీఎంసీలో బయోమెట్రిక్ వినియోగం జరుగుతుండగా, స్థానిక సంస్థల్లో అమలు ఎలా జరుగుతుందని, కొందరు ఉద్యోగులు రాత్రి, పగలు కూడా పనిచేస్తారని, అత్యవసర సమయంలో పని చేసేవారికి ఈ విధానం తగదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. కచ్చితంగా బయోమెట్రిక్ అమలు చేస్తే ఇబ్బందులు తప్పవన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఉక్కు మహిళలు

ఉక్కునగరం, న్యూస్‌టుడే: దిల్లీలో ఫిబ్రవరి 10 నుంచి 13వ తేదీ వరకూ జరగనున్న జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ఉక్కునగరానికి చెందిన మహిళలు ఎంపికయ్యారు. ఇటీవల నగరంలో జరిగిన 37వ అంతర జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న ఉక్కు నగరానికి చెందిన అయిదుగురు మహిళలు పతకాలు సాధించారు. వారిలో యు.అంజమ్మ 50+ విభాగంలో డిస్క్ త్రోలో బంగారు, షాట్‌పుట్‌లో రజతం, జావెలిన్ త్రోలో కాంస్యం సాధించారు. పద్మావతి 40+ విభాగంలో 400 హర్డిల్స్‌లో బంగారు, 400 మీటర్ల పరుగులో కాంస్యం, 400 రిలేలో రజతం చేజిక్కించుకున్నారు. సంధ్య 35+ విభాగంలో 100 మీటర్ల పరుగు, హైజంప్, 400 మీటర్ల పరుగు, రిలేలో కాంస్యాలు సాధించారు. కె.వరలక్ష్మి 35+ విభాగంలో 5 కిలోమీటర్ల నడకలో రజతం, 200 మీటర్ల పరుగులో కాంస్యం గెలుపొందారు. 35+ విభాగంలో ఎండీ షకీలా బేగం 80 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు, లాంగ్ జంప్‌లో బంగారు, 100 మీటర్ల రన్‌లో కాంస్య పతకాలు సాధించారు. వారిని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అభినందించినట్లు తెలిపారు.



పతకాలు సాధించిన మహిళలను అభినందిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

విశాఖ ఉత్తరం

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. జోన్-1 డివిజన్ పరిధిలో రేసపువానిపాలెం ఫీడర్ మరమ్మతుల నిమిత్తం బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ జనార్దనరావు తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు న్యూరేసపువానిపాలెం, పాత రేసపువానిపాలెం, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం ఏరియా, రామాటాకీస్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

నేటి నుంచి 'జన్మభూమి - మాఊరు'

మాధవధార, న్యూస్‌టుడే: ఉత్తర నియోజకవర్గంలో నేటి నుంచి జన్మభూమి- మాఊరు కార్యక్రమం ప్రారంభం కానుంది. నియోజకవర్గంలో పలు వార్డుల్లో తెదేపా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయనున్నారు. కొత్త రేషన్‌కార్డులు, సామాజిక పింఛన్లు, ఇంటి పన్నుల పుస్తకాలు, పట్టాలు పొందిన అర్హుల జాబితాలను అందుబాటులో ఉంచనున్నారు. నియోజకవర్గంలో 4వేలకు పైగా రేషన్ కార్డులు, 2 వేలకు పైగా పింఛన్లు పంపిణీ చేయనున్నట్లుగా అధికారులు తెలియజేశారు. నూతనంగా రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారుల జాబితాలను ఆయా వార్డుల్లో ఉన్న రేషన్ డిపోల్లో అందుబాటులో ఉంచినట్లుగా తెలిపారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు

అర్హత ఉండి ఇంకా రేషన్ కార్డు, పింఛన్, ఇళ్లు, ఇంటి పట్టాలు పొందని ప్రజలు జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవచ్చునని అధికారులు తెలియజేశారు. రేషన్ కార్డు, పింఛన్లు మాత్రమే కాకుండా లబ్ధిదారులకు ఇతర ప్రయోజనాలను కూడా అందజేయనున్నామన్నారు. ఇటీవల ప్రభుత్వం 296 జీవో ప్రకారం మంజూరు చేసిన ఇంటి పట్టాలను, ఆయా ఇంటి పన్ను పుస్తకాలను కూడా అందజేయనున్నారు. ఐసీడీఎస్ ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అందించే ప్రయోజనాలను కూడా ఈ కార్యక్రమంలో ప్రజలకు వివరించనున్నారు.


జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు (పాతచిత్రం)

నియోజకవర్గంలో కార్యక్రమ వివరాలు

03న: 13, 14 వార్డులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, జీవీఎంసీ ఎన్ఎమ్‌సిహెచ్ పాఠశాల, గురుద్వారా..ఇక్కడే మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 11, 12 వార్డులకు. **04న:** 31, 31 వార్డులకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, షాదీఖానా కల్యాణ మండపంలో, అక్కయ్యపాలెం. 05న: ఇక్కడే 33, 34 వార్డులకు. **06న:** 35వ వార్డుకి డిఎల్‌బీ గ్రౌండ్, కైలాసపురం. **08న:** 37వ వార్డుకి బాపూజీ నగర్ కమ్యూనిటీ హాల్, అంబేడ్కర్ ఎస్టేట్, కంచరపాలెం.. **09న:** 38, 39 వార్డుకి వుడాకాలనీ కమ్యూనిటీ హాల్, మాధవధార. **10న :** 40వ వార్డుకి జ్యోతినగర్ వార్డు కార్యాలయం వద్ద, మర్రిపాలెం. **11న:** 36, 41వ వార్డులకు (ఉత్తరం పార్ట్) నలందనగర్ సేవా రహదారి, కంచరపాలెంలో ఉదయం 10 నుంచి సభలు జరుగుతాయి.

చంద్రన్న బీమా కార్డుల పంపిణీ

మాధవధార, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి చంద్రన్న బీమా పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ఈ కార్డులను తీసుకోవాలని 40వ వార్డు తెదేపా, భాజపా నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మర్రిపాలెంలో పలువురు లబ్ధిదారులకు చంద్రన్న బీమా కార్డులను అందజేశారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షలు, ప్రమాదవశాత్తు సంభవించిన శాశ్వత, పాక్షిక అంగవైకల్యానికి రూ.2.50 లక్షలు, పూర్తి అంగవైకల్యానికి రూ.5లక్షలు బీమా అందుతుందని తెలిపారు. ఇంకా ఎవరైనా నమోదు చేసుకోకపోతే వారు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వార్డులో మొత్తం 4534 మందికి బాండ్లు వచ్చాయని, ప్రతి ఒక్కరికీ వీటిని బిఎల్‌వోలు అందజేస్తారని తెలిపారు.

★ మర్రిపాలెంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మహ్మద్ హుస్సేన్, ప్రమాదవశాత్తు మృతి చెందిన పరశురాముల కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా ద్వారా రూ.5వేల చొప్పున నగదు అందజేశారు. కార్యక్రమంలో 40వ వార్డు తెదేపా, భాజపా నాయకులు ఎం.డి.జాకీరుద్దీన్, కాళ్ళ ఆదిబాబు, కె.సత్యారావు, భాను, సి.జగదీశ్వరరావు పలువురు మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


చంద్రన్న బీమా కార్డులను అందుకున్న తెదేపా, భాజపా నాయకులు

లోక కల్యాణార్థం రథయాత్ర

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: లోక కల్యాణార్థం లోకంలోని ప్రజలంతా సుఖ శాంతులతో జీవించాలని కోరుతూ అమ్మ భగవాన్ రథయాత్ర కొనసాగింది. మంగళవారం అక్కయ్యపాలెం పరిసర ప్రాంతాల్లోని ఎన్‌జీజీఓఎస్ కాలనీ, మెయిన్‌రోడ్డు, 80 అడుగుల రోడ్డు, లలితానగర్, రామకృష్ణా నగర్ తదితర ప్రాంతాల్లో ఈ రథయాత్ర భారీ ఊరేగింపుగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మ భగవాన్ భక్తులు సత్యనారాయణమ్మ, బేత అప్పాజీలు మాట్లాడారు. ఈ సందర్భంగా కొంతమంది భక్తులు కోలాటాలు, నృత్యాలు చేశారు. భక్తులు గోపాలరావు, ఈశ్వరరావు, శ్రీనివాసరావు, అప్పారావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.


రథయాత్రలో అమ్మ భగవాన్ భక్తులు


పంపిణీకి సిద్ధంగా వస్తువులతో విద్యార్థులు

అనాథలకు ఆత్మీయ సేవలు

మురళీనగర్, న్యూస్‌టుడే : నగరంలో పేవ్‌మెంట్లు, అనాథ శరణాలయాల్లో తల దాచుకుంటున్న అభాగ్యులకు ఆసరాగా నిలుస్తోంది లాలన విద్యార్థుల సమాఖ్య. జివియంసి ఉన్నత పాఠశాల మాధవధారలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న హైమావతి ఆధ్వర్యంలో కొంతమంది విద్యార్థులు ఈ సమాఖ్యను ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం ఉదయం వృద్ధులకు పండ్లు, బిస్కట్లు, దుప్పట్లు, లుంగీలు, చాపలు, కంచాలు తదితర సామగ్రిని అందించారు. తమ సంస్థ తరపున పలు సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నట్లు హైమావతి పేర్కొన్నారు.

పాకెట్ క్యాలెండరు ఆవిష్కరణ

మాధవధార, న్యూస్‌టుడే: హార్బర్ అండ్ పోర్టు పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కళింగనగర్‌లో ఉన్న కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పింఛనర్ల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలు చర్యలు తీసుకుంటున్నామని సంఘం అధ్యక్షుడు చౌదిరి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో అసోసియేషన్ ముద్రించిన పాకెట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇందులో పండగలు, సెలవులు, పింఛనర్లకు సంబంధించిన పలు అంశాలను ప్రచురించామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


పాకెట్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పింఛనర్లు

ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి

మురళీనగర్, న్యూస్‌టుడే : సెక్టర్-11 బృందావన్ పార్కు కొత్త రూపాన్ని సంతరించుకుంటోంది. ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో నిర్మాణ పనులు రూపుదిద్దుకుంటున్న ఈ పార్కును ఈనెల 8న పునఃప్రారంభిస్తున్నారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో పూర్తి కావచ్చిన ఈ పార్కును ప్రారంభించడానికి జివియంసి కమిషనర్ హరినారాయణన్‌ను మంగళవారం ఆహ్వానించారు. పార్కు గౌరవ అధ్యక్షులు సనపల వరప్రసాద్, కార్యదర్శి కొల్లి మురళి, కోశాధికారి రవీంద్ర, రాము, ఉపాధ్యాయ నాయకులు జి.సింహాద్రప్పడు పాల్గొన్నారు.


కమిషనర్‌కి విజ్ఞాపన పత్రం అందజేస్తున్న దృశ్యం

జీవీఎంసీ అధికారుల చర్యలు

స్పందనకు వందనం

'ఈనాడు' వాట్సప్ సమస్యలకు సంబంధిత అధికారుల నుంచి స్పందన లభించింది. ఉత్తర నియోజకవర్గం పేజీలో ప్రచురితమైన 'పేరుకుపోయిన చెత్తా చెదారం', 'ప్రయాణం సాగేదెలా' కథనాలపై జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకుని వాటిని తీయించి సమస్యను పరిష్కరించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే గురుద్వారా



రహదారిలో వేసిన మట్టి



మట్టి తీసిన చిత్రం



రహదారిలో వేసిన పిక్క



పిక్కను తరలించిన తర్వాత

కాల్వ పరిశుభ్రం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: 32వ వార్డు రామచంద్ర నగర్‌లోని త్రిశూల్ అపార్ట్‌మెంట్ వద్దవున్న 45-2-40/6 డోర్ నెంబరు ఇంటి కాల్వలో చెత్త చెదారాల వల్ల మురుగు నీరు పేరుకుపోయిందన్న కథనంపై జీవీఎంసీ యంత్రాంగం స్పందించింది. 'ఈనాడు వాట్సాప్ సమస్య' కింద ప్రచురితమైన సమస్యపై వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.పాండురంగ తమ సిబ్బందితో కాల్వను శుభ్రం చేయించారు. మురుగు నీరు సజావుగా పారేటట్లు చేశారు.





విశాఖ దక్షిణం

నేడు విద్యుత్ ఉండనిప్రాంతాలు

ఎం.వి.పి.కాలనీ: ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. జోన్-1 డివిజన్ పరిధిలో రేసపువానిపాలెం ఫీడర్ మరమ్మతుల నిమిత్తం బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ జనార్దనరావు తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు న్యూరేసపువానిపాలెం, పాత రేసపువానిపాలెం, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం ఏరియా, రామా టాకీస్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై అతి వేగంగా వస్తూ, కారును ఢీకొనడంతో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. ఒకటో వార్డు పరిధిలోని దీనదయాళపురం కూడలి వద్ద మంగళవారం ముడసర్లోవ వైపు నుంచి సర్వీసు రోడ్డులో వస్తున్న కారును, ప్రధాన రహదారిలో ప్రయాణిస్తూ, ఆరిలోవ వైపు మలుపు తిరుగుతున్న ద్విచక్ర వాహనదారుడు ఢీకొన్నాడు. ద్విచక్రవాహనం వేగానికి కారు ముందు భాగం దెబ్బతింది. ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న దుర్గాబజారుకు చెందిన ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. ఆరిలోవ ఎస్.ఐ. అప్పారావు సంఘటన స్థలానికి వచ్చి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

ఇటు గతుకులు... అటు గుట్టలు...

సమస్యలపై 'ఈనాడు-వాట్సాప్'కు ఫిర్యాదులు

పాతనగరంలోని రహదారుల పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది. ఇక్కడ అసలే ఇరుకుదారులు. వాటిలో చాలావరకూ గతుకులమయమయ్యాయి. రాళ్లు లేచిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. ఇక బాగున్న రోడ్లలో భవన నిర్మాణ సామగ్రి వేయడంతో అవికూడా ఆక్రమణలకు గురయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. 'ఈనాడు-వాట్సాప్'నకు ఫిర్యాదులు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, పూర్ణామార్కెట్



వ్యర్థాలు పేరుకుపోతున్నాయి..

సమస్య: వెలంపేట నుంచి ఇందిరాప్రియదర్శిని మైదానానికి వచ్చే మార్గంలో రోజూ చెత్తాచెదారాల్ని రహదారుల పక్కన వేసేస్తున్నారు. ఇక్కడ ఓ చెత్తతొట్టెను పెట్టాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు. **-అశోక్, వెలంపేట**

సమాధానం: వార్డులో రోజువారి వ్యర్థాలను తొలగించి డంపింగ్ యార్డుకు పంపిస్తున్నాం. తెల్లవారుజామున తీసిన వ్యర్థాలు తరలించడంలో ఆలస్యం జరిగిఉంటుంది. ఈ ప్రాంతంలో చెత్తతొట్టె ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటాం.

–శ్యామలరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్



దీపాలు వెలగడం లేదు..

సమస్య: వెలంపేట ప్రధాన మార్గం నుంచి పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గంలో దీపాలు సక్రమంగా వెలగడంలేదు. రాత్రిపూట ప్రయాణించేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి దీపాలు సక్రమంగా వెలిగేలా చూడాలి.

-రాజేష్, పెరికివీధి

సమాధానం: వార్డులో విద్యుత్తు దీపాలకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఈ మార్గంలో దీపాలు వెలగడం లేదని సిబ్బంది గుర్తించారు. వాటికి త్వరలోనే మరమ్మతులు చేస్తాం.

-స్రవంతి, జీవీఎంసీ విద్యుత్తు విభాగ ఏఈ

రహదారులను బాగుచేయాలి

సమస్య: బురుజుపేటలో రహదారులు గతుకులమయంగా తయారయ్యాయి. దీంతో ఈ మార్గంలో ఘోషాసుపత్రికి వెళ్లే గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. గతుకులు పూడ్చి రహదారులకు మరమ్మతులు చేయాలి. **–శ్రీనివాసరావు, బురుజుపేట**

సమాధానం: ఈ ప్రాంతంలోని రహదారులపై ఇప్పటికే సర్వే చేశాం. కంచరవీధిలో గత రెండు రోజులుగా మరమ్మతు పనులు జరుగుతున్నాయి. అక్కడ పనులు ముగిసిన వెంటనే ఈ ప్రాంతంలోని రహదారుల మరమ్మతుల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.

–వెంకటనాయుడు, వార్డు ఇంజినీరింగ్ విభాగ ఏఈ



ఆక్రమణల ప్రమాదాలు...



సమస్య: ఏవీఎన్ కళాశాల దిగువ ప్రాంతం నుంచి వెలంపేటకు వెళ్లే మార్గంలో రహదారులకు అడ్డంగా ఇసుక, పిక్క, ఇటుక, రాళ్లు వంటివి రహదారిపై వేస్తున్నారు. అవి రోడ్డు మొత్తం పరుచుకుపోయి వాహనచోదకులు జారిపోతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా.. ఆయా గుట్టలను తొలగించడంలేదు.

-నారాయణరావు, వెలంపేట

సమాధానం: ఈ ప్రాంతంలో ఇంటి నిర్మాణ పనులు జరగడం వల్ల రహదారిపై సామగ్రి వేయడం గమనించాం. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఫిర్యాదులు వచ్చాయి. దీంతో సంబంధిత భవన యజమానులకు సమాచారం అందించాం. మరొక రోజు చూసి మేమే దగ్గరుండి జీవీఎంసీ సిబ్బందితో ఆ సామగ్రి తొలగిస్తాం. స్థానికంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం.

-సీహెచ్ శ్రీనివాసరావు, ఈస్టు ట్రాఫిక్ సీఐ

మీ ప్రాంతంలోని పారిశుద్ధ్యం, రహదారి, వీధి దీపాలు, మురుగు, తదితర సమస్యలపై చిత్రాలను పంపాల్సిన వాట్సాప్ నెంబర్లు

జగదాంబ కూడలి	96662 55223
జ్ఞానాపురం	98663 11886
ద్వారకానగర్	80085 66543
మహారాణిపేట	80085 74819
పూర్ణామార్కెట్	80085 66733
డాబాగార్డెన్స్	83328 30840

మధ్యలోనే వదిలేస్తూ...

సమస్య: చంగళరావుపేట నుంచి పంజాకూడలికి వెళ్లే ప్రధాన మార్గంలో మూడు రోజుల క్రితం తీసిన మురుగుకాల్వల్లోంచి తీసిన వ్యర్థాలు రహదారి మధ్యలోనే వదిలిపెట్టారు. పైగా రోజూ వెలువడుతున్న వ్యర్థాలను కూడా తెచ్చి అక్కడే సమీపంలో వేస్తున్నారు. దీనివల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

-కల్యాణ్, చంగళరావుపేట



సమాధానం: ఈ ప్రాంతంలో మ్యాన్‌హోల్, కల్వర్టు పలకలు తొలగించి, మురుగుకాల్వల నుంచి వ్యర్థాలను వెలికి తీశారు. వాటిలోని నీరు ఆవిరైపోయాక యార్డుకు తరలిస్తుంటాం. దీనికి రెండు మూడు రోజులు పడుతుంది. తడి వ్యర్థాలను తరలిస్తే సమస్యలు ఉత్పన్నమవుతాయి. అందుకే కాస్త ఆలస్యమవుతుంటుంది. ఇకనుంచి అలా జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

-కామేశ్వరరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

డాక్టర్ విన్యకు బంగారుపతకం



డాక్టర్ విన్యకు ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న డాక్టర్ డి.పున్నకుమారి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్యకళాశాలలో ఎనస్తీషియా విభాగంలో ఎండీ కోర్సులో అత్యధిక మార్కులు సాధించిన డాక్టర్ జి.విన్యకు డాక్టర్ దేశెట్టి పార్వతి, గోపాలరావు స్మారక బంగారు పతకం దక్కింది. మంగళవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విన్యకు బంగారుపతకం, ప్రశంసా పత్రాన్ని కేజీహెచ్ విశ్రాంత పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ డి.పున్నకుమారి, ప్రిన్సిపల్ డాక్టర్ పి.వి.సుధాకర్‌లు అందించారు. కార్యక్రమంలో ఎనస్తీషియాలజీ విభాగ చీఫ్ డాక్టర్ ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. విన్యను వైద్యాధికారులు అభినందించారు.

'కొత్త కార్యవర్గాన్ని పరిగణనలోకి తీసుకోవద్దు'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు ఇటీవల ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పరిగణనలోకి తీసుకోవద్దని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యల్లపు రఘురాం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కోరారు. 2013లో జిల్లా కమిటీ ఎన్నికల విషయంలో పొరపొచ్చాలు వచ్చాయని, ఫలితంగా అప్పట్లో ఎన్నిక విషయమై కోర్టులో దాఖలైన వ్యాజ్యం ఇంకా నడుస్తోందని తెలిపారు. కేసు నడుస్తుండగా, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ మార్గదర్శకాలకు తిలోదకాలు ఇస్తూ ఇటీవల కె.గోపాలకృష్ణ అధ్యక్షుడిగా కొత్త కార్యవర్గం ఎన్నికైనట్లు ప్రకటించుకున్నారని తెలిపారు. ఈ ఎన్నికను పరిగణనలోకి తీసుకోవద్దని, 2013 నుంచి కొనసాగుతున్న కార్యవర్గమే ఇప్పటికీ మనుగడలో ఉందని ఆయన తెలిపారు. ఈ విషయంలో క్రీడలశాఖ జిల్లా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

జీవీఎంసీ ఉద్యోగులకు బయోమెట్రిక్ తప్పనిసరి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థ ఉద్యోగులు తప్పనిసరిగా బయోమెట్రిక్ వినియోగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రతి ఉద్యోగి ఉదయం 10.30 గంటల కల్లా బయోమెట్రిక్ వేయాలని, లేకుంటే గైర్హాజరైనట్లు నమోదవుతుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఇప్పటికే జీవీఎంసీలో బయోమెట్రిక్ వినియోగం జరుగుతుండగా, స్థానిక సంస్థల్లో అమలు ఎలా జరుగుతుందని, కొందరు ఉద్యోగులు రాత్రి, పగలు కూడా పనిచేస్తారని, అత్యవసర సమయంలో పనిచేసేవారికి ఈ విధానం తగదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం కచ్చితంగా బయోమెట్రిక్ అమలు చేస్తే, అత్యవసర సమయాల్లో వారు విధులకు రాకపోవచ్చనే భావన వ్యక్తమవుతోంది.

సంక్షేమ పథకాలపై అవగాహన

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: 'జన్మభూమి-మావూరు' కార్యక్రమంలో భాగంగా సెయింట్ జోసఫ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ మాణిక్యకుమారి, విద్యార్థులు గ్రామాల్లో కూడళ్లలో తిరుగుతూ మహిళలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన డ్వాక్రా, పావలా వడ్డీ, వితంతు, వృద్ధాప్య పింఛన్లు గురించి వివరించారు. ఎన్టీఆర్ గృహనిర్మాణం తదితర పథకాల నియమ నిబంధనలను వివరించారు. కార్యక్రమంలో 44వ వార్డు తెదేపా అధ్యక్షుడు ఇరోతి చిన్నకుమార్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

దూరం 3 కి.మీ. దీపం వెలగదేమి?



కాన్వెంట్ కూడలిలో వెలగని హైమాస్ట్ దీపాలు

నగరంలోని 44వ వార్డు పరిధిలో గల ప్రధాన రోడ్డుమార్గం, కాన్వెంట్ కూడలి, చావులమదుం, రైల్వేస్టేషన్ పార్సిల్ కౌంటర్ తదితర ప్రాంతాల్లో ఉన్న విద్యుత్తు హైమాస్ట్ దీపాలు గత వారం రోజుల నుంచి వెలగడం లేదు. దీంతో మూడు కిలోమీటర్ల మార్గంలోని చీకటి రాజ్యం మేలుతోంది. జీవీఎంసీ జోన్-4 ఎలక్ట్రికల్ ఏఈ, విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యం, సంబంధిత గుత్తేదారుల నిర్వహణపై పర్యవేక్షణ లేకపోవడం స్థానికులకు, వాహనచోదకులకు శాపంగా మారింది. గతంలో స్థానికులు గ్రీవెన్సు కార్యక్రమంలో ఫిర్యాదులు ఇచ్చినా సంబంధిత అధికారుల్లో ఎలాంటి మార్పు రాకపోవడంతో జీవీఎంసీ అధికారులు, సిబ్బందిపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, జ్ఞానాపురం



చావుల మదుం వద్ద కూడా పరిస్థితి ఇంతే..

విశాఖ దక్షిణం

కరపత్రాల పంపిణీ

విశాలాక్షినగర్ : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజామద్దతు కోరుతూ సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఆరోవార్డు పరిధిలోని విశాలాక్షినగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజా మద్దతు కోరారు. సీఐటీయూ ఆరిలోవ జోన్ అధ్యక్షుడు ఐసీ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు మాట్లాడారు. మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఐద్వా నాయకులు పి. శంకర్, వి.ఎన్.కుమార్, రంగమ్మ, సూర్యమణి తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి, ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి, కమిషనర్ హరినారాయణన్ తదితరులు



తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలు

పాతనగరానికి కొత్త కళ తెస్తాం!

జన్మభూమి వార్డు సభలో ఎమ్మెల్యే వాసుపల్లి

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: సకల సదుపాయాలతో విశాఖ పాతనగరాన్ని కళ కళలాడేలా చేస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం దక్షిణ నియోజకవర్గంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో 25, 26 వార్డుల సభలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ పాతనగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విశాలమైన రైతు బజారుని నిర్మిస్తున్నామన్నారు. వ్యాపార అభివృద్ధి నిమిత్తం రహదారిని విస్తరించడంతో పాటు ఇసుకకొండ సత్యనారాయణస్వామివారి ఆలయానికి ఘాట్ రోడ్డు వంటివి నిర్మిస్తామన్నారు. అనంతరం కార్యక్రమంలో పలువురు నాయకులతో పాటు వివిధ విభాగాల ప్రభుత్వాధికారులు కూడా ప్రసంగించారు.



కార్యక్రమంలో నృత్యం చేస్తున్న చిన్నారులు

కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, యూసీడీ పీడీ శ్రీనివాసన్, జెడ్‌సీ చక్రధర్ వివిధ విభాగ అధికారులతో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్(క్యాట్)-2017 పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. గణితంలో 18 మంది, భౌతికశాస్త్రంలో 24 మంది, రసాయనశాస్త్రంలో 13 మంది విద్యార్థులు రెండో దశకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ డి.భాను ప్రకాష్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను రామ్‌నగర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన అభినందించారు.



క్యాట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ భానుప్రకాష్



అమ్మవారికి బంగారు పుష్పాలతో పూజలు

అమ్మకు పుత్తడి వెలుగు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారికి అష్టదళ పాదపద్మారాధన పూజలు మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ ఆలయ అర్చకులు, వేదపండితుల సమక్షంలో విశేష పూజలు నిర్వహించారు. 108 బంగారు పుష్పాలను అమ్మవారికి నివేదించి పూజలు చేశారు. పలువురు ఉభయదాతలు పూజలకు హాజరయ్యారు.

ఇసుకకొండకు ఆధ్యాత్మిక శోభ

ఘనంగా పుష్య పున్నమి పూజలు

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: ఇసుకకొండపై కొలువైన శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో పుష్య పౌర్ణమి పూజలు వైభవంగా జరిగాయి. మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు ప్రారంభించిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్యదేవునికి నీరాజనం పలికారు. ముందుగా ఆలయంలో వేద పారాయణ, నైవేద్య పూజలతో స్వామిని మేల్కొల్పిన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పండ్లు, పుష్పాలతో దేవదేవుణ్ని సుందరంగా అలంకరించి భక్త జనానికి దర్శనం కల్పించారు. ఆలయంలో పౌర్ణమి వ్రత పూజలు చేశారు. తెల్లవారు జాము నుంచి రాత్రి 10 గంటల వరకూ జరిగిన పూజల్లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పెద్ద సంఖ్యలో ధ్వజస్తంభ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు



మన్యుసూక్తి హోమంలో ప్రత్యేక పూజలు చేయించుకుంటున్న భక్తులు

ఆంజనేయస్వామికి మన్యుసూక్తి హోమం

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: పూర్ణామార్కెట్ మెయిన్ రోడ్డులో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం మన్యుసూక్తి హోమాన్ని నిర్వహించారు. పుష్య పౌర్ణమి సందర్భంగా ఆలయంలో జరిపిన హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు తెలిపారు.

'మత్స్యకారులను ఎస్టీలో చేర్చేలా ఒత్తిడి'



శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహిస్తోన్న రిలే దీక్షలు ఏడో రోజుకు చేరుకున్నాయి. శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణం ఉన్నంత వరకూ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి పోరాడతానన్నారు. మత్స్యకారులకు రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్‌ను ఇప్పటికే శాసనసభలో పెట్టామని, గతంలో దానిపై చర్చించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందరినీ ఆదుకుంటుందని, దశలవారీగా మత్స్యకారులకు అన్ని సౌకర్యాలు, రిజర్వేషన్ కల్పిస్తామని పేర్కొన్నారు.

వైకాపా మద్దతు...

మత్స్యకారులు చేస్తోన్న పోరాటానికి మద్దతు తెలిపిన వైకాపా నాయకులు మంగళవారం శిబిరం వద్దకెళ్లి సంఘీభావం ప్రకటించారు. విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తైనాల విజయకుమార్ మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేవరకూ పోరాడాలన్నారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం నాయకులు పీసీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చోరీ కేసులో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేశారు. సుమారు రెండు తులాల పావు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి మూడో పట్టణ నేర విభాగ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కె.కోటపాడు మండలానికి చెందిన పల్లా పాలవెల్లి డిసెంబర్ 25న చినవాల్తేరు ఓ ఇంటికి దాహం వేస్తోందంటూ మంచినీటి కోసం వెళ్లాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై దౌర్జన్యం చేసి ఆమె మెడలోని నల్లపూసలు, పుస్తెల్ని తెంపుకొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్.ఐ ఎ.హరికృష్ణ కేసు నమోదు చేసి వేలిముద్రలు సేకరించారు. మంగళవారం ఆశీల్‌మెట్ట వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించడంతో అసలు విషయం బయటపడింది. చోరీచేసిన బంగారాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడ్ని అరెస్టు చేశారు.

★ ఆన్‌లైన్ ద్వారా సెల్ నెంబర్లు సేకరించి.. : పాలవెల్లి ఆన్‌లైన్ ద్వారా సెల్ నెంబర్లు సేకరిస్తాడు. ఫోన్ చేసి ఫైనాన్సు ఇస్తానని పరిచయమవుతాడు.. పరిచయం పెంచుకున్న తరువాత ఇంటికి వెళ్లి చోరీలకు పాల్పడుతుంటాడని పోలీసులు తెలిపారు. ఒంటరిగా ఉన్న మహిళల్ని టార్గెట్ చేస్తాడని, ఈ సమయంలో అవసరమైతే దాడిచేసి చోరీలకు పాల్పడతాడని పేర్కొన్నారు.

గోపాలపట్నంలో సినిమాలు

నరసింహ: **జుమాంజీ,** శ్రీనరసింహ: **2 కంట్రీస్**
శంకర: **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి),** సుకన్య: **మళ్లీరావా,**
సౌజన్య: **హలో,** సత్యం: **ఒక్క క్షణం,** మౌర్య: **ప్రాజెక్ట్-జెడ్**
శ్రీహరిపురంలో సినిమాలు : ఎస్వీసీ లిఖిత: **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)**

విశాఖ పశ్చిమం

సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే గణబాబు

'పశ్చిమ'లో ప్రారంభమైన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం





కంచరపాలెంలో జ్యోతి వెలిగిస్తున్న వుడా వీసీ బసంత్‌కుమార్, పక్కనే ఎమ్మెల్యే గణబాబు తదితరులు, పాల్గొన్న ప్రజలు

మర్రిపాలెం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రజలకు సుపరిపాలనను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశంలో ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు అన్నారు. మంగళవారం కంచరపాలెం మెట్టు వద్ద జరిగిన 36, 43వ వార్డుల 'జన్మభూమి-మా ఊరు' ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెదేపా పాలనలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిని సమీక్షించుకుంటూ, మిగిలిన సమస్యల పరిష్కారమే జన్మభూమి కార్యక్రమ ధ్యేయమన్నారు. ముందుగా కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరైన వుడా వీసీ బసంత్‌కుమార్ జ్యోతి వెలిగించి సభను ప్రారంభించి మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సాధ్యమవుతుందన్నారు. జోన్-4 యూసీడీ ఏపీడీ చిట్టిబాబు రుణ మంజూరు అంశాలను వివరించారు. జన్మభూమి ప్రత్యేక అధికారి, జీవీఎంసీ అదనపు కమిషనర్



ములగాడలో మాట్లాడుతున్న జన్మభూమి కన్వీనర్ పల్లా వెంకటరావు

వర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జోన్-4 ప్రజారోగ్య విభాగం సహాయ వైద్యాధికారి కె.మురళీమోహన్, జోన్-2 విద్యుత్తు డీఈ రాంబాబు, జోన్-4 జెడ్సీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీలకు సీమంతాలు జరిపారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు రుణాలు అందించారు. జీవీఎంసీ 43వ వార్డుకు చెందిన దేముడు మృతి చెందడంతో... బాధిత కుటుంబీకులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందించారు. తమకు జన్మభూమి కమిటీల్లో చోటు కల్పించాలని 43వ వార్డు భాజపా కార్యకర్తలు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు ఎస్.రాజశేఖర్, మళ్ల.శంకరరావు, కె.వెంకటరావు, లత, రాజురెడ్డి, కనకేష్, జీవీఎంసీ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ములగాడలో....

సింధియా, న్యూస్‌టుడే : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతోనే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని జన్మభూమి కన్వీనర్ పల్లా వెంకట్రావు అన్నారు. 46వ వార్డు ములగాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యూసీడీ సీవో తులసి ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జింక్ ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ కొత్తపల్లి ప్రభావతి, తెదేపా నాయకులు శీరం పైడిరాజు, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ★ జీవీఎంసీ 47వ వార్డు హిమాచల్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి యూసీడీ సీవో మహాదేవి అధ్యక్షత వహించి, మాట్లాడారు. వార్డు ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు వంశీకిశోర్, రేవళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ★ తెదేపా ఆధ్వర్యంలో కొనసాగుతున్న జన్మభూమి కమిటీల్లో భాజపా కార్యకర్తలకు చోటు కల్పించాలని నియోజకవర్గ భాజపా నాయకులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబును కలిసి వినతిపత్రం అందించారు. అవకాశం మేరకు తమ ప్రతిపాదనను అమలు చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారని భాజపా పశ్చిమ కన్వీనర్ పొలిమేర శ్రీనివాస్ తెలిపారు. వినతి ఇచ్చిన వారిలో భాజపా నాయకులు జీసీ నాయుడు, గురుమూర్తి, అప్పలరాజు, పత్నీరావు, విజయబాబు తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం

గోపాలపట్నం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జీవీఎంసీ 66వ వార్డు ఇందిరానగర్‌లో ఎల్ఈడీ తెరపై ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సీడీవో పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గోపాలపట్నం ఎస్సై ఎం.శ్రీనివాసరావు, స్థానిక తెదేపా నాయకులు మూర్తియాదవ్, కేవీ బాలసుబ్రమణ్యం, ఎన్.సత్తిరాజు, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురంలో....

మల్కాపురం : 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని జోనల్-4 జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఏఈ ఉమామహేశ్వరరావు అన్నారు. జీవీఎంసీ 49వ వార్డు మల్కాపురం బజారువీధిలో మంగళవారం ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక తెదేపా నాయకులు, ఇతర సిబ్బందితో ఆయన జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జి సోమేష్, పారిశుద్ధ్య అధికారి సత్యనారాయణ, తెదేపా నాయకులు తోట రత్నం, శ్రీలక్ష్మి, పోలిరెడ్డి, నీలాపు జోగిబాబు తదితరులు పాల్గొన్నారు.



మల్కాపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

★ సింధియా దరి ఏకేసీకాలనీలో మంళవారం 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని జోనల్-4 జీవీఎంసీ వర్క్స్ విభాగం ఏఈ ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డు తెదేపా అధ్యక్షుడు పిల్లా అచ్చారావు, నాయకులు ఆర్ఆర్ రాజు, కృష్ణ, దేవి, నానాజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకూ పరిష్కారం

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమంలో ప్రతి సమస్యకూ పరిష్కారం చూపడమే లక్ష్యమని జన్మభూమి కార్యక్రమ 67వ వార్డు స్థాయి కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 67వ వార్డు లక్ష్మీనగర్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఉదయం 10 గంటలకు బాజీకూడలి సంత స్థలంలో జన్మభూమి కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలంతా హాజరై తమ సమస్యలు విన్నవించుకోవడంతో పాటు, మంజూరైన పథకాలను అర్హులంతా అందుకోవాలన్నారు. కార్యక్రమంలో 67వ వార్డు తెదేపా అధ్యక్షుడు నమ్మి శ్రీను, మళ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. 02డబ్ల్యుఎస్‌టీ4: మల్కాపురం 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, స్థానిక తెదేపా నాయకులు

'జన్మభూమి'ని విజయవంతం చేయాలి

: జీవీఎంసీ 42వ వార్డు కరాసలో ఈనెల 7వ తేదీన నిర్వహించే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిన వార్డు తెదేపా అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం వార్డు పరిధి శాంతినగర్ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసే దరఖాస్తుల స్వీకరణ, పథకాల మంజూరు వంటి ప్రక్రియల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు సహకరించాలన్నారు. తెదేపా నాయకులు బలభద్రరాజు, వాసుదేవరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



లక్ష్మీనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కల్యాణం...కమనీయం



మల్కాపురం శ్రీ శివరామకృష్ణాలయంలో వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

మల్కాపురం, న్యూస్‌టుడే : ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మల్కాపురంలోని శ్రీశివరామకృష్ణ ఆలయంలో శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుల ఆధ్వర్యంలో అర్చకులు నరసింహమూర్తి శర్మ సంప్రదాయ పద్ధతిలో కల్యాణాన్ని జరిపారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత



ఎమ్మెల్యే గణబాబుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

గోపాలపట్నం, న్యూస్‌టుడే : విశాఖపట్నంలో జాతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యూజియాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే గణబాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైద్య, విజ్ఞానిక, పారిశ్రామిక రంగాల్లో ప్రాధాన్యం కలిగిన విశాఖలో మ్యూజియం ఏర్పాటు చేస్తే భావితరాలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీనివాసరావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా సాయం పంపిణీ

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 66వ వార్డు నందమూరినగర్‌కు చెందిన నాగల కృష్ణ ఇటీవలే మృతి చెందాడు. దీంతో ప్రభుత్వం నుంచి మంజూరైన చంద్రన్నబీమా తక్షణ సాయం రూ.5 వేలను బీమా మిత్ర రాధ చేతుల మీదుగా మంగళవారం బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వార్డు తెదేపా అధ్యక్షుడు బి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ సాధికారిక సర్వేలో పేర్లు నమోదు చేయించుకున్న వారిలో అర్హులైన వారికి బీమా కార్డులు అందజేస్తున్నామన్నారు. ఆ కార్డుల ఆధారంగానే పరిహారం మంజూరు అవుతుందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు డి.వెంకటరమేష్, ఎన్.సోములు, ఎ.శ్రీనివాసరావు, సీహెచ్.పద్మావతి, కె.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు బీమా చెక్కు అందజేస్తున్న బీమామిత్ర రాధ

కాలువలో వ్యర్థాల తొలగింపు

హిమాచల్‌నగర్(సింధియా), న్యూస్‌టుడే : జీవీఎంసీ 47వ వార్డు హిమాచల్‌నగర్ ప్రధాన కాలువలో గత నెలరోజులుగా వ్యర్థాలు పేరుకుపోయి... ఎక్కడి మురుగు అక్కడే స్తంభించుకుపోతోంది. దీంతో తీవ్ర దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగిందని స్థానికులు ఆందోళన చెందేవారు. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. జీవీఎంసీ ప్రజా పనుల విభాగం, పారిశుద్ధ్య విభాగాల సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వ్యర్థాలను తొలగించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



విశాఖ పశ్చిమం

నూతన ఏడాది వేడుకలు

మర్రిపాలెం,న్యూస్‌టుడే: జీవీఎంసీ 42వ వార్డు మర్రిపాలెం జాతీయ రహదారిలోని ఐసీడీఎస్ అర్బన్-1 కార్యాలయంలో మంగళవారం నూతన ఏడాది వేడుకలు నిర్వహించారు. కార్యాలయ పరిధిలోని 116 కేంద్రాల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు హాజరయ్యారు. సీడీపీవో పద్మావతి కేకు కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



● 2016 ఆగస్టులో ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించిన క్రాంతినగర్‌లో శిలాఫలకం ఇదే





● ప్రజా అభివృద్ధి పనుల్లో నిర్మించిన వేదిక ఏడాది పూర్తయ్యే సరికే శిథిలావస్థకు చేరిందిలా... వేదిక మధ్య భాగంలో శిథిలమైన దృశ్యం

నాణ్యత వాలిపోయి...

నామరూపాలు కోల్పోయి...

● వృథాగాపోయిన ప్రజాధనం

● అధికారుల పర్యవేక్షణ లేకనే అని స్థానికుల ఆరోపణ

పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం దరి క్రాంతినగర్ ప్రధాన కూడలిలో గతేడాది ఆగస్టులో నిర్మించిన పూజాఘాట్ వేదిక నిర్మాణం పగుళ్లు ఏర్పడి శిథిలావస్థకు చేరింది. రూ. 4.20 లక్షలతో నిర్మించిన నిర్మాణంలో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఈ దుస్థితి తలెత్తిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేదిక ప్రారంభానికి ముందే పగుళ్లు వచ్చాయని... అప్పట్లోనే 'ఈనాడు' పత్రికలు వార్తలు వచ్చాయి. దీంతో స్పందించిన గుత్తేదారులు అప్పటికప్పుడు మరమ్మతులు జరిపి... ప్రారంభోత్సవాన్ని పూర్తి చేసేశారు. ఇప్పుడా వేదికపై పగుళ్లు వచ్చేసి.. ఓ వైపు సిమెంట్ దిమ్మె విరిగిపోయింది. ఈ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినా... పక్కనే ఉన్న నేవీ అధికారుల క్వార్టర్స్ ప్రహరీ నిర్మాణానికి గోతులు తవ్వడం వల్లనే ఇలా జరిగిందని సమాధానం ఇస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రజాధనంతో చేపట్టే నిర్మాణాల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మల్కాపురం



వేదిక ఆవరణలో వాహనాల పార్కింగ్

చంద్రన్న కానుకకు బారులు

సింధియా, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ సందర్భంగా రేషన్‌డిపోల్లో పంపిణీ చేస్తున్న చంద్రన్న కానుక సరకులకు మంగళవారం ఉదయం ఆరుగంటలకే కార్డుదారులు డిపోల ఎదుట బారులు తీరారు. పారిశ్రామిక ప్రాంతంలోని డిపోల ఎదుట ఉదయం 10 గంటల తర్వాత కూడా రద్దీ కనిపించింది. అయితే అర్హులెవరూ కంగారుపడవద్దని, అందరికీ సంక్రాంతి కానుకలు అందజేస్తామని డీలర్లు చెబుతున్నారు. లక్ష్మీనగర్, జనతాకాలనీ, పిలకవానిపాలెంలో రద్దీ ఎక్కువగా కనిపించింది.



సరకుల కోసం ఉదయం ఆరు గంటలకే బారులు తీరిన కార్డుదారులు

కార్మిక సమస్యలు పరిష్కరించాలని విన్నపం

సింధియా, న్యూస్‌టుడే : హిందుస్థాన్ షిప్‌యార్డు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రియర్ అడ్మిరల్ ఎల్వీ శరత్‌బాబుకు వినతిపత్రం అందించారు. మంగళవారం కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.వి. రమణమూర్తి మాట్లాడుతూ.... కొత్త ఏడాది సందర్భంగా సీఎండీని మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. ఈ ఏడాదిలో ఎల్ అండ్ ఎం సీరిస్‌ని క్రమబద్ధీకరించాలని, వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, కొత్త వేతన ఒప్పందం వంటి కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరామన్నారు. సీఎండీని కలిసిన వారిలో కార్మిక సంఘ నాయకుడు గొట్టివాడ నరసింగరావు తదితరులు ఉన్నారు.



సీఎండీని కలిసిన టీఎన్‌టీయూసీ నాయకులు

సైన్సు అవగాహన కేంద్రం ప్రారంభం

గోపాలపట్నం, న్యూస్‌టుడే : సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సృజనవాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైన్సు అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని మంగళవారం సంస్థ అధ్యక్షుడు రామకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. వ్యక్తిత్వ నిర్మాణమే సమాజ నిర్మాణం అనే సిద్ధాంతంతో సంస్థ నేతృత్వంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత వంటి అంశాలపై సేవలు అందిస్తుందన్నారు. విద్యార్థుల్లో సైన్సు అంశాలపై దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రజిని, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన సంస్థ సభ్యులు

డీసీఐ ప్రైవేటీకరణ తగదు : సిటూ

ఎన్‌ఏడీకూడలి, న్యూస్‌టుడే : డీసీఐ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని గోపాలపట్నం డివిజన్ సిటూ కార్యదర్శి బలివాడ వెంకట్రావు అన్నారు. జీవీఎంసీ 67వ వార్డులో మంగళవారం నిర్వహించిన ఇంటింట ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డీసీఐ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. వార్డు పరిధి బుచ్చిరాజుపాలెం, బాజీకూడలి, సుసర్లకాలనీ, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిటూ నాయకులు అప్పలనాయుడు, రమణి, అనసూయ, రమణ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



జీవీఎంసీ 67వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న గోపాలపట్నం సిటూ నాయకులు

జీవీఎంసీ ఉద్యోగులకు బయోమెట్రిక్ తప్పనిసరి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థ ఉద్యోగులు తప్పనిసరిగా బయోమెట్రిక్ వినియోగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రతి ఉద్యోగి ఉదయం 10.30 గంటల కల్లా బయోమెట్రిక్ వేయాలని, లేకుంటే గైర్హాజరైనట్లు నమోదవుతుందని ఉత్తర్వుల్లో స్పష్టంచేసింది. ఇప్పటికే జీవీఎంసీలో బయోమెట్రిక్ వినియోగం జరుగుతుండగా, స్థానిక సంస్థల్లో అమలు ఎలా జరుగుతుందని, కొందరు ఉద్యోగులు రాత్రి, పగలు కూడా పని చేస్తారని, అత్యవసర సమయంలో పనిచేసేవారికి ఈ విధానం తగదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం కచ్చితంగా బయోమెట్రిక్ అమలు చేస్తే, అత్యవసర సమయాల్లో వారు విధులకు రాకపోవచ్చనే భావన వ్యక్తమవుతోంది.

ఆదమరిస్తే.. అంతే

దర్పణం

సింహాచలం(గోపాలపట్నం) రైల్వేస్టేషన్ నుంచి బీఆర్టీఎస్ రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారిలోని కాలువపై ఏర్పాటు చేసిన ఇనుపగ్రిల్స్ ప్రమాదకరంగా మారాయి. ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన గ్రిల్స్‌లోని ఇనుప చువ్వల మధ్యలో ఎక్కువ ఖాళీలు ఏర్పడటంతో పాదచారుల కాళ్లు అందులో ఇరుక్కుపోయి గాయాల బారిన పడుతున్నారు. ద్విచక్ర వాహనచోదకులు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా... రైల్వే అధికారులు గాని, జీవీఎంసీ అధికారులు గాని పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

–న్యూస్‌టుడే, గోపాలపట్నం



చురుగ్గా మరమ్మతు పనులు

ములగాడకాలనీ(సింధియా), న్యూస్‌టుడే : జీవీఎంసీ 47వ వార్డు పరిధి ములగాడ హౌసింగ్ కాలనీలో మంగళవారం బీఎస్ఎన్ఎల్ కేబుళ్లకు సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. గత కొద్ది రోజులుగా ఓ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో సేవా రహదారి, కాలనీల రహదారుల వెంబడి ఈ ఫైబర్ కేబుళ్లను భూగర్భంలో అమర్చుతున్నారు. అయితే ప్రైవేట్ సిబ్బంది బాధ్యతారహితంగా పనులు చేయడంతో మంచినీటి పైపులు, టెలికం కేబుళ్లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో మూడు రోజుల కిందట మంచినీటి విభాగం సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహించారు. మళ్లీ ఇప్పుడు మాజీసైనికులకాలనీ, గణపతినగర్ పరిసరాల్లో ఫోన్లు సరిగా పని చేయడం లేదని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం అధికారులకు ఫిర్యాదుల అందాయి. దీంతో సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి... స్థానిక వెంకటేశ్వస్వామి ఆలయ పరిసరాల్లో కేబుళ్లు ధ్వంసమయ్యాయని గుర్తించారు. వెంటనే మరమ్మతు పనులు చేసి, సేవలను పునరుద్ధరించారు.



టెలికం కేబుళ్లకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది